వనం వీడి.. జనంలోకి...!



దట్టమైన నల్లమల అటవీ ప్రాంతం

ఆళ్లగడ్డ(శిరివెళ్ల), ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి) : నల్లమల.. పులులతో పాటు ఎన్నో జీవజాతులకు ఆలవాలం. నాగార్జున సాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వు(ఎన్ఎస్‌టీఆర్) దేశంలోనే విస్తీర్ణంలో అతిపెద్దదైన పెద్దపులుల అభయారణ్యంగా పేరుగాంచింది. వన్యప్రాణులకు వాటి సంతతికి తగినట్టుగా అటవీ ప్రాంతంలో ఆవాసం లేకపోవడం, ఆహార కొరత, నీరు లభించని కారణంగా వనం వీడి.. జనంలోకి వస్తున్నాయి. నల్లమలలో చిరుతపులులు సంచరించేందుకు అవసరమైన గడ్డి మైదానాలు అభివృద్ధి చెందకపోవడంతోపాటు వాటి ప్రధాన ఆహార జంతువుల సంఖ్య పెరగకపోవడంతో ఆహార అన్వేషణలో భాగంగా అవి జనావాసాల్లోకి వచ్చి అలజడి సృష్టిస్తున్నాయి. దీంతో నల్లమల సమీప గ్రామాల ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఏ క్షణంలో.. ఎటు నుంచి చిరుతలు దాడి చేస్తాయోనని భయాందోళనకు గురవుతున్నారు. 2024 లెక్కల ప్రకారం నల్లమలలో దాదాపు 87 పులులు ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో మగవి 32, ఆడవి 40, లింగ నిర్ధారణ చేయనివి నాలుగు కాగా యుక్త వయస్సులో 11 పులులు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.



శ్రీశైలంలో పూజారి ఇంట్లో సంచరిస్తున్న చిరుత(ఫైల్)

జిల్లాలో ఇటీవల చోటు చేసుకున్న ఘటనలు

నంద్యాల జిల్లాలోని పలు ప్రాంతాల్లో పులుల సంచారం అధికమైంది. ప్రధానంగా నల్లమల అటవీ ప్రాంతానికి సమీపాన ఉన్న శ్రీశైలం, మహానంది, పచ్చర్ల, అహోబిలం, బండిఆత్మకూరు ప్రాంతాల్లో తరచూ చిరుతలు పంట పొలాలు, ఇళ్ల మధ్యకు వస్తున్నాయి. దీంతో ప్రజలు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నారు.

- నంద్యాల-గిద్దలూరు ప్రధాన రహదారిలో నల్లమల అటవీ ప్రాంతంలోని పచ్చర్ల గ్రామ సమీపంలో గత ఏడాది జూన్‌లో షేక్ మెహరున్నీషా అనే మహిళపై చిరుత పులి దాడి చేసి చంపింది. దీంతో అటవీశాఖ అధికారులు ట్రాప్ కెమెరాలు, బోన్లను ఏర్పాటు చేసి పచ్చర్ల చెక్‌పోస్టు వద్ద చిరుతను బంధించారు.
- మహానంది ఆలయ పరిసరాల్లోని గోశాల వద్ద, వ్యవసాయ పరిశోధన స్థానానికి చెందిన మామిడి తోటల్లో, ఎంసీ ఫారం సమీపంలో సంచరిస్తున్న చిరుత పులి ప్రజల కంటపడింది. చిరుతను బంధించేందుకు అటవీశాఖ అధికారులు ప్రయత్నిస్తున్నప్పటికీ దొరకడం లేదు. చిరుత తరచూ పాలేరు వాగు దాటి జనావాసాల్లోకి వస్తున్నట్లు స్థానికులు గుర్తించారు.
- నల్లమల అటవీ ప్రాంతంలోని అహోబిలం గ్రామ సమీపంలో కోతులను వేటాడుతూ పెద్దపులి రోడ్డుపైకి వచ్చింది. అదే సమయంలో రోడ్డుపై వెళ్తున్న యాత్రికుల కారు పెద్దపులిని ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి అడవిలోకి వెళ్లిపోయింది. ఈ ఘటన గత ఏడాది నవంబరులో చోటు చేసుకుంది. పెద్దపులి ఆచూకీ తెలుసుకుని చికిత్స నిర్వహించేందుకు అటవీశాఖ అధికారులు ముమ్మరంగా ప్రయత్నించినప్పటికీ ఫలితం లేదు.
- శ్రీశైలంలో పాతాళగంగ మెట్ల మార్గంలోని ఓ పూజారి ఇంట్లో అర్ధరాత్రి సమయంలో చిరుత ఇటీవల సంచరించడంతో అక్కడి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. శ్రీశైలం పరిధిలో ఆహారం కోసం చిరుతలు పలు కాలనీల్లో సంచరిస్తుండడంతో ప్రజలు వణికిపోతున్నారు.

చిరుత జీవన విధానం ఇలా..

చిరుత జీవితకాలం 12-18 సంవత్సరాలు ఉంటుంది. ఆహారం కోసం ప్రతిరోజూ చిరుత దాదాపు 25 కిలోమీటర్ల మేర ప్రయాణిస్తుంది. కృష్ణ జింక, చుక్కల దుప్పి, కణితి, నీల్‌గాయ్‌తో పాటు కోతులు, కుక్కలు వంటి జంతువులను ఆహారం కోసం వేటాడుతుంది. చిరుత పులులు ఎక్కువగా చీకటి పడే సమయాల్లో వేటాడుతాయి. ఒక్కో ఆడ చిరుత నాలుగేళ్లలో 3-5 పిల్లలకు జన్మనిస్తుంది. ఇందులో కూనల మరణాల సంఖ్య ఎక్కువగా ఉంటుండడంతో వాటి సంతతి ఆశించిన మేర వృద్ధి చెందడం లేదు. ఆహారాన్వేషణలో భాగంగా చిరుతలు రోడ్లపైకి వచ్చిన సమయంలో ప్రమాదాలకు గురవడం, అనారోగ్యానికి లోనైనప్పుడు చికిత్స అందించడం సాధ్యపడనందున వాటి సంఖ్య తగ్గుతోంది.

వేటగాళ్ల ఉచ్చుకు బలి

నల్లమల అటవీ ప్రాంతంలోని ఆత్మకూరు, నంద్యాల, గిద్దలూరు, మార్కాపురం డివిజన్‌లలో వన్యప్రాణులను వేటాడేందుకు వేటగాళ్లు ఉచ్చులు బిగిస్తున్నారు. గడ్డితినే జంతువులు సంచరించే నీటి వనరుల వద్ద, సాల్టలిక్ మైదానాల వద్ద మాటువేసి ఉచ్చులు అమరుస్తున్నారు. ఈ ఉచ్చుల్లో చిరుతలు, పెద్దపులులు ఇరుక్కుని ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయి. వేటగాళ్లను నివారించేందుకు, వన్యప్రాణుల సంరక్షణకు అవసరమైన మేర అటవీ సిబ్బంది లేకపోవడంతో నల్లమలలో తరచూ ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

- జనారణ్యంలోకి వస్తున్న వన్యప్రాణులు
- ఆహారం కోసం వచ్చి దాడులు చేస్తున్న చిరుతలు
- మహానంది, శ్రీశైలంలో అధికమైన సంచారం
- గత ఏడాది పచ్చర్లలో మహిళను చంపిన వైనం
- బెంబేలెత్తిపోతున్న నల్లమల సమీప గ్రామాల ప్రజలు



పచ్చర్ల సమీపంలో అటవీ ప్రాంతంలో కనిపించిన చిరుత పులి పాదముద్రలు (ఫైల్)

వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత



వన్యప్రాణులను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. ముందస్తు అనుమతులు, ఆధార్ కార్డు లేకుండా అటవీ ప్రాంతాల్లోకి ప్రవేశించిడం నిషిద్ధం. చిరుతలు, పెద్ద పులులు సంచరిస్తున్నట్లు ప్రజలు గుర్తిస్తే అటవీశాఖ అధికారులు, సిబ్బందికి సమాచారం అందించాలి. వన్యప్రాణులకు, అటవీ సంపదకు హాని కలిగించేలా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం.

- శ్రీనివాసరెడ్డి, అటవీశాఖ సబ్ డీఎఫ్‌వో



మహానంది ఆలయ పరిసరాల్లో చిరుత సంచారం (ఫైల్)

ప్రజా సమస్యలను పరిష్కరించండి

కలెక్టర్ రాజకుమారి



వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ రాజకుమారి

నంద్యాల నూనెపల్లె, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలను క్షేత్ర స్థాయిలో నిశితంగా పరిశీలించి నాణ్యతతో నిర్దీత కాలవ్యవధిలో పరిష్కరించాలని కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. రీఓపెన్ అయిన ప్రజా దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ రాజకుమారితోపాటు జేసీ విష్ణుచరణ్, డీఆర్వో రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. 187 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రత్యేకదృష్టి సారించాలన్నారు. అర్జీదారుడికి పరిష్కార నివేదికను అందజేసి అర్థమయ్యే విధంగా వివరించాలన్నారు. జిల్లాలో 7,644 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటన్నింటినీ బియాండ్ ఎస్ఎల్ఏలోగా పరిష్కరించాలని ఆదేశించారు. జేసీ విష్ణుచరణ్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ దరఖాస్తులతోపాటు రెవెన్యూ సదస్సులు, రీ సర్వేకు సంబంధించిన దరఖాస్తులు కూడా అధికంగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వీటన్నింటిపై ప్రత్యేకదృష్టి సారించి పరిష్కరించాలని ఆర్డీవోలు, తహసీల్దార్లను ఆదేశించారు.

చట్టపరిధిలో న్యాయం చేస్తాం : ఏఎస్పీ

నంద్యాల క్రైం, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారం కోసం పోలీసులను ఆశ్రయించిన బాధితులకు చట్టపరిధిలో న్యాయం చేస్తామని అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎస్.యుగంధర్‌బాబు అన్నారు. సోమవారం నంద్యాలలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమం జరిగింది. ఫిర్యాదుదారులనుంచి 64 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీజీఆర్ఎస్ ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలన్నారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని, ఫిర్యాదులపట్ల నిర్లక్ష్యం వహించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. సివిల్ తగాదాలు, కుటుంబకలహాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు తదితర వాటిపై తమకు అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఏఎస్పీ యుగంధర్‌బాబు

జనసేన వైపు శిల్పా చూపు

- కేసీని పూడ్చేసి నీరు లేకుండా చేసిన ఘనుడు
- శిల్పా చక్రపాణిపై ఎమ్మెల్యే అఖిల ప్రియ ఫైర్

నంద్యాల మున్సిపాలిటీ, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి జనసేన వైపు చూస్తున్నారని, ఆ పార్టీలో చేరేందుకు ఉవ్విళ్లూరుతున్నారని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆరోపించారు. సోమవారం తెలుగు గంగ కార్యాలయంలో భూమా అఖిల ప్రియ.. తెలుగు గంగ సాగు నీటి సంఘ చైర్మన్ సంజీవ కుమార్ రెడ్డి అధ్యక్షత సభ్యులతో పాటు అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమీక్ష అనంతరం ఆమె మాట్లాడారు. అధికారం లేకపోతే తమ పనులు సాగవని తెలుసుకున్న శిల్పా చక్రపాణి రెడ్డి జనసేన పార్టీలో చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడని ఆరోపించారు. కేసీ కెనాల్‌ను ఆక్రమించుకుని 7వేల ఎకరాలకు నీరందకుండా చేసిన ఘనుడని ఆరోపించారు. శిల్పా వెంచర్‌లో ఓ బాలిక మానభంగానికి గురై హత్యకు గురైతే సాక్ష్యాలు లేకుండా బాలిక మృతదేహాన్ని కాల్చివేశాడని దుయ్యబట్టారు. శిల్పా డ్రైవర్ ఒకరు లింగాపురం గ్రామంలో మైనారిటీ మహిళను రేప్ చేసి వేధిస్తే శిల్పా కేసును నీరుగార్చారని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు కనుసైగ చేస్తే చాలు వైసీపీ నాయకులు రాష్ట్రం వీడాల్సి వస్తుందన్నారు. కానీ మాకు కక్ష సాధింపు చర్యల కంటే ప్రజా సంక్షేమమే ముఖ్యం అని స్పష్టం చేశారు.

అక్రమాలను వెలికి తీయండి : కేసీ కెనాల్‌తో పాటు తెలుగు గంగ కాలువ ప్రాంతాల్లో జరిగిన అక్రమాలను సాగునీటి సంఘాల నాయకులు వెలికితీయాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను కోరారు. తెలుగు గంగ ప్రాజెక్టు వల్ల ఆళ్లగడ్డ ప్రాంతం బాగుపడిందన్నారు. ఇదంతా టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్, సీఎం చంద్రబాబు పుణ్యమే అన్నారు. గోవిందపల్లె పొలాలకు నీరందటం లేదంటూ తెలుగు గంగ ప్రాజెక్టు పరిధిలోని చివరి ఆయకట్టు, చివరి రైతుకు సైతం నీరందేలా కృషి చేయటమే తన ధ్యేయమన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న భూమా అఖిలప్రియ

మల్లన్న బ్రహ్మోత్సవాలకు రండి

సీఎం చంద్రబాబుకు ఆహ్వానం



ముఖ్యమంత్రిని ఆహ్వానించిన ఎమ్మెల్యే, ఈవో

శ్రీశైలం, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని శ్రీశైలంలో భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాలకు సీఎం నారా చంద్రబాబు నాయుడును శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆలయ ఈఓ ఎం.శ్రీనివాసరావుతో పాటు పండితులు ఆహ్వానించారు. సోమవారం అమరావతిలోని సీఎం చంద్రబాబు క్యాంపు కార్యాల యంలో వారు కలిశారు. ఈ సందర్భంగా సీఎంకు ఆలయ పండితులు స్వామివారి ప్రసాదంతో పాటు చిత్రపటాన్ని అందజేసి ఆశీర్వదించారు. శ్రీశైల మహా క్షేత్రంలో ఫిబ్రవరి 19 నుంచి మార్చి ఒకటో తేదీ వరకు బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. స్వామివారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆలయ అధికారులకు సూచించారు.

గవర్నర్‌కు ఆహ్వానం : శ్రీశైల మహాక్షేత్రంలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాలు ఆలయ అధికారులు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను సోమవారం కలిసి ఆహ్వానం పలికారు. అదేవిధంగా రాష్ట్ర మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, పయ్యావుల కేశవ్‌ను కలిశారు.



గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఆహ్వాన పత్రిక ఇస్తున్న ఈవో

అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించండి

నంద్యాల నూనెపల్లె, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్‌లో భాగంగా పేదరిక నిర్మూలనకు పీ-4 విధానంతో నియోజకవర్గ కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నియోజకవర్గ, మండల అభివృద్ధి అధికారుల సమీక్షాసమావేశం జరిగింది. కలెక్టర్‌తోపాటు జేసీ విష్ణుచరణ్, డీఆర్వో రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గాల అభివృద్ధికి ప్రతినియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించామన్నారు. జీరో పావర్టీ, ఉద్యోగాల సృష్టి, నైపుణ్యత పెంపు, రైతు సాధికారత, తాగునీటి రక్షణ, వరల్డ్‌క్లాస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, స్వచ్ఛ ఏపీ, మానవ వనరుల వినియోగం, శక్తి వనరుల నిర్వహణ, సాంకేతిక జ్ఞానం పెంపు తదితర పది సూత్రాల అనుసంధానంతో నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. పీ-4విధానంపై ప్రభుత్వ ఆలోచనలను ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించాలని తహసీల్దార్లను, ఎంపీడీఓలను ఆదేశించారు. ముఖ్య ప్రణాళిక అధికారి వేణుగోపాల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికపై వివరించారు.


పటిష్టంగా నిర్వహించండి



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

బాలల సంరక్షణ కేంద్రాలను పటిష్టంగా నిర్వహించాలని కలెక్టర్ రాజకుమారి సంబంధిత అధికారులు, స్వచ్ఛంద సంస్థలను ఆదేశించారు. కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్ హాల్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో పిల్లల సంరక్షణ కేంద్రాల పనితీరుపై ఆమె సమీక్షించారు. జువైనెల్ జస్టిస్ చట్టం, 2015సెక్షన్ 44ప్రకారం పకడ్బందీగా అమలు చేయాలని తల్లిదండ్రులున్న పిల్లలు బాలల సంరక్షణ కేంద్రాల్లో ఉండటానికి వీల్లేదన్నారు. ఆడపిల్లలు, మగ పిల్లలు ఒకే కేంద్రంలో ఉంచకుండా వేర్వేరుగా విభజించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ లీలావతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

తెలుసుకుందాం




నాపరాళ్లను లోడింగ్ చేస్తున్న కార్మికులు

ఈ-శ్రమ్‌తో భరోసా

- అసంఘటిత కార్మికులకు వరం
- కేంద్ర ప్రభుత్వం ఉచిత ప్రమాద బీమా
- పోర్టల్‌లో వివరాల నమోదుకు అవకాశం
- నేరుగా బ్యాంకు ఖాతాలో నగదు జమ

రెక్కాడితే గాని డొక్కాడని పేద బతుకులు వారివి. కుటుంబంలో నలుగురు కలిసి పని చేస్తేనే బతుకు బండి ముందుకు వెళ్తుంది. ప్రమాదంలో కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబ కష్టాలు వర్ణనాతీతం. ప్రీమియం చెల్లించి, బీమా పొందలేని పరిస్థితుల నుంచి అసంఘటిత కార్మికులను కాస్తయినా ఆదుకోవాలన్న లక్ష్యంతో, సామాజిక భద్రతలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఈ-శ్రమ్ రిజిస్ట్రేషన్ పక్రియను అందుబాటులోకి తీసుకొచ్చింది. కష్టకాలంలో అసంఘటిత రంగ కార్మికులకు అండగా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ- శ్రమ్ సురక్ష బీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారు ఏదైనా పరిస్థితుల్లో మరణించినా, శాశ్వత అంగవైకల్యం సంభవించినా రూ.2లక్షల బీమా సౌకర్యం అందుతుంది. ఈశ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న ప్రతి కార్మికుడికి 12 అంకెలు ఉన్న ప్రత్యేక గుర్తింపు కార్డును అందజేస్తారు. ఈ పథకం చాలా కాలంగా అమలులో ఉన్నా కార్మికులకు కనీస అవగాహన లేక తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో కూటమి ప్రభుత్వం ఈ-శ్రమ్ రిజిస్ట్రేషన్ కార్డులపై విస్తృత అవగాహన కల్పిస్తూ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో అధికారులకు రిజిస్ట్రేషన్లపై లక్ష్యాన్ని విధించి మరీ ముందుకు సాగుతోంది.


కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కర్నూలు జిల్లాలో సుమారు 9నుండి 10లక్షల వరకు అసంఘటిత కార్మికులు ఉంటారని అధికారులు అంచనా వేశారు. ఇందులో అత్యధికంగా నంద్యాల జిల్లాలో గని కార్మికులే ఉన్నారు. ఇప్పటి వరకు 7 లక్షల మంది అసంఘటిత కార్మికులు ఈ-శ్రమ్ కార్డులు పొందినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ-శ్రమ్ రిజిస్ట్రేషన్ స్థానిక సచివాలయాలు, ఇతర కార్యాలయాలతో పాటు, కార్మికులు సొంతంగా ఈ-శ్రమ్ పోర్టల్ ద్వారా పూర్తి ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకొనే అవకాశం కల్పించారు. రిజిస్టేషన్ పూర్తి చేసుకున్న వారికి యూనివర్సల్ ఐడెంటిఫికేషన్(యూఎన్‌ఐ) నంబరుతో కార్డు వస్తుంది. ఈ-శ్రమ్ కార్డులు పొందిన వారు ప్రమాదం జరిగిన వెంటనే సమీపంలోని కస్టమర్ సర్వీస్ సెంటర్‌కు ఫోన్ చేసి వివరాలు నమోదు చేసుకోవాలి. ఈ వివరాలు ఆయా ప్రాంతాల్లోని డీఆర్‌డీఏ పీడీ కార్యాలయానికి వెళ్తాయి. వీరు మిగిలిన వివరాలన్నింటిని సేకరించి, విచారణ అనంతరం జిల్లా కలెక్టర్ అనుమతికి పంపిస్తారు. అనంతరం ఈ-శ్రమ్ కార్డు పొందిన కార్మికుడు మృతి చెందితే రూ.2లక్షలు, అంగవైకల్యం సంభవిస్తే, ఘటన తీవ్రతను బట్టి రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు అందజేస్తారు.

ఈ-శ్రమ్‌కు అర్హులు ఎవరంటే

ఈ-శ్రమ్ రిజిస్ట్రేషన్‌తో బీమా పొందడానికి 80శాతం కార్మికులు అర్హులుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో అంగన్‌వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, ఉపాధి సిబ్బంది, కల్లుగీత కార్మికులు, లోడింగ్, అన్‌లోడింగ్ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, ఇతర హమాలీలు, డ్రైవర్లు, బీడీ కార్మికులు, టైలర్లు, కుమ్మరి, కమ్మరి, చేనేత, కుట్లు, అల్లికలు, వీధి వ్యాపారులు, బ్యూటీ పార్లర్, సెలూన్ షాప్స్, రజకులు, స్వర్ణ కారులు, మధ్యాహ్న భోజన కార్మికులు, వ్యవసాయ కూలీలు ఇలా అనేక మంది కార్మికులను ఈపథకం కిందకు తీసుకొచ్చారు. 18నుండి 59సంవత్సరాల లోపు వయస్సున్న వారంతా ఈ-శ్రమ్ కార్డులను పొందే అవకాశం కల్పించారు. అయితే పన్ను పరిధిలోకి వచ్చే వారు అనర్హులు. అదేవిధంగా ఎంప్లాయీస్ ప్రావిడెండ్ ఫండ్ (ఈపీఎఫ్), స్టేట్ ఇన్సూరెన్స్ (ఈఎస్‌ఐ) సదుపాయం ఉన్న వారు దరఖాస్తుకు అనర్హులు.

ఈ-శ్రమ్ నమోదుకు కావాల్సిన పత్రాలు

కార్మికుడు ఈకేవైసీ పూర్తి చేసుకున్న ఆధార్ కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలి. ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ ఫోన్ అందుబాటులో ఉండాలి. ఎందుకంటే రిజిస్ట్రేషన్ సమయంలో ఓటీపీ మొబైల్‌కు వస్తుంది. ఓటీపీ సదుపాయం అందుబాటులో లేని కార్మికులు బయోమెట్రిక్, ఫింగర్ ప్రింట్, ఐరిస్, బ్యాంకు ఖాతా, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ వివరాలతో కస్టమర్ సర్వీస్ సెంటర్ల ద్వారా నమోదు చేసుకోవచ్చు




ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

ఈశ్రమ్‌లో నమోదు చేసుకోవాలి



పేద వర్గాలైన అసంఘటిత కార్మికులను ఆదుకునే పథకం మంచిదే. అయితే దీనిపై కార్మికులకు పూర్తి స్థాయి అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు. మరింత విస్తృత అవగాహన కల్పించాలి. కార్మికులు కూడా ఈ శ్రమ్ పోర్టల్‌లో వెంటనే తమ వివరాలను నమోదు చేసుకోవాలి.

- సూర్యనారాయణ, సీపీఐ మండల కార్యదర్శి, కొలిమిగుండ్ల

ఈశ్రమ్ కార్డుతో భవితకు భరోసా



అసంఘటిత రంగంలో పనిచేసే వారికి ఈ శ్రమ్ కార్డు భరోసానిస్తుంది. అసంఘటిత రంగంలో పనిచేసే వారికి ఎలాంటి ఈపీఎఫ్, ఈఎస్‌ఐ ఉండవు. అలాంటి వారికి ఆర్థిక, సామాజిక భద్రత అందించడానికి కేంద్ర ప్రభుత్వం ఈశ్రమ్ పథకాన్ని తీసుకొచ్చింది. బనగానపల్లె డివిజన్‌లోని బనగానపల్లె, కొలిమిగుండ్ల, అవుకు, కోవెలకుంట్ల, సంజామల, దొర్నిపాడు, ఉయ్యాలవాడ తదితర 7 మండలాల్లో 1,27,765 మంది కార్మికులను రిజిస్ట్రేషన్ చేయించాలని ఉన్నతాధికారులు లక్ష్యం విధించారు. ఇప్పటి వరకు 40వేలు ఈ-శ్రమ్ రిజిస్ట్రేషన్లు పూర్తి చేశాం. నంద్యాల జిల్లాలో ఇప్పటి వరకు ఈపథకం ద్వారా పది మంది కార్మికులకు ప్రమాద బీమా చెల్లించడం జరిగింది.

-శోభారాణి, కార్మిక శాఖ డివిజనల్ అధికారి, బనగానపల్లె

కార్మికులకు మంచి అవకాశం



వివిధ పనులకు వెళ్లేవారు, కార్మికులకు ఇలాంటి బీమా సౌకర్యం కల్పించడం మంచి నిర్ణయం. సాధారణంగా కార్మికులు నిత్యం ప్రమాదపు అంచునే పని చేస్తుంటారు. అలాంటి వారికి ఇలాంటి కేంద్ర పథకం నిజంగానే ఒక వరం. అందరూ ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి.

- మెట్టె రమేష్, ట్రాక్టర్ డ్రైవర్, కొలిమిగుండ్ల

కార్మికుల్లో అవగాహన కరువు



పేద కార్మికుల కోసం అమల్లోకి తీసుకొచ్చిన ఈ పథకం ఉద్దేశం చాలా బాగుంది. కానీ చాలా మందిలో ఈ పథకంపై ఎలాంటి అవగాహన లేదు. కార్మికులకు ఇలాంటి పథకాలపై నిత్యం అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. ఎలాంటి ఖర్చు లేకుండా సులువుగా రిజిస్ట్రేషన్ చేసుకునేలా ఈ పథకాన్ని రూపొందించారు.

- రఘురాముడు, ఎలక్ట్రీషియన్

'నేను సైబర్ స్మార్ట్'పై అవగాహన కల్పించండి

- కేవీఆర్‌లో జరిగిన సదస్సులో మంత్రి టీజీ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి టీజీ భరత్

కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాల నివారణ కోసం చేపట్టిన 'నేను సైబర్ స్మార్ట్'పై కార్యక్రమంపై అవగాహన కల్పించాలని మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం నగరంలోని కేవీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వివిధ రకాల సైబర్ నేరాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై లఘు చిత్రాలను ప్రదర్శించారు. ఈ అవగాహన సదస్సుకు హాజరైన విద్యార్థుల నుద్దేశించి మంత్రి భరత్ మాట్లాడుతూ సైబర్ నేరాల బారిన పడకుండా మహిళలు, యువత జాగ్రత్తగా ఉండాలన్నారు. కస్టమ్స్ అధికారులమని, పోలీసు, బ్యాంక్ అధికారులమని మోసాలకు పాల్పడుతున్నారన్నారు. బ్యాంక్ ఖాతాలను హ్యాక్ చేయడానికి సైబర్ నేరగాళ్లు ప్రయత్నిస్తుంటారని, స్ట్రాంగ్ పాస్ వర్డ్ ఉంచుకోవాలని అన్నారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ఇటీవల టెక్నాలజీ పెరగడంతో పాటు సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయన్నారు. డిజిట్ అరెస్టులు, జాబ్ ఫ్రాడ్స్, కేవైసీ, ఓటీపీ మోసాలు, పెట్టుబడి మోసాలు ఎక్కువయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ వీవీఎస్ కుమార్, క్లస్టర్ వర్సిటీ ఉపకులపతి డీవీఆర్ సాయిగోపాల్, రిజిస్ట్రార్ కె. వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుసేన్ పీర, డిఎస్పీ బాబు ప్రసాద్, సైబర్ ల్యాబ్ సిబ్బంది, కేవీఆర్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

రైతుల సహకారంతోనే బంగారు నిక్షేపాల ఫ్యాక్టరీ


మాట్లాడుతున్న జియో మైసూరు కంపెనీ ఎండీ హనుమప్రసాద్

తుగ్గలి, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): జియో మైసూరు కంపెనీ చేపట్టిన బంగారు నిక్షేపాల ఫ్యాక్టరీ రైతుల సహకారంతోనే ముందుకు వెళ్తుందని, ఆ కంపెనీ ఎండీ హనుమ ప్రసాద్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని జొన్నగిరి గ్రామ శివారులో ఉన్న జియో మైసూరు కంపెనీలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి రైతులు, నిరుద్యోగులు ఎదురు చూస్తున్న జియో మైసూరు కంపెనీ బంగారు వెలికితీత ఫ్యాక్టరీ నిర్మాణం పనులు చురుగ్గా జరుగుతున్నాయని అన్నారు. రాబోయే ఆరు నెలల్లో బంగారు వెలికితీత ప్రారంభమవుతుందన్నారు. 2010 నుంచి కంపెనీ ఏర్పాటుకు ఎంతో కృషి చేశామని, జొన్నగిరి, పగిడిరాయి, బొండ్లవాని పల్లె తదితర గ్రామాల రైతులు కూడా ఎంతో సహకరించారని అన్నారు. మొదట్లో 1500 ఎకరాలను లీజుకు తీసుకున్నామని, ఫ్యాక్టరీ నిర్మాణం కోసం ఇప్పటికే 260 ఎకరాలు కొనుగోలు చేశామని తెలిపారు. కంపెనీలో ఇప్పటికే 150 మందికి ఉద్యోగాలు ఇచ్చామని, ఫ్యాక్టరీ ప్రారంభమయ్యాక మరో 200 మందికి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో జియోమైసూరు కంపెనీ డైరెక్టర్లు జేట్ డెవనిస్, మానసర రంజన్ బిస్వాల్ ఉన్నారు.

హరిహరరాయల శాసనం లభ్యం

కోడుమూరు రూరల్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): కోడుమూరు, వర్కూరు గ్రామాల మధ్య ఓ పొలంలో 14 వ శతాబ్దం నాటి శిలాశాసనం లభ్యమైంది. ఇది విజయనగర సామ్రాజ్య వ్యవస్థాపకుడు మొదటి హరిహరరాయలు వేయించిన శిలాశాసనంగా గుర్తించారు. ఈ శిలాశాసనాన్ని ఇటీవల పురావస్తు శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్‌నాయుడు తెలిపారు. పర్వత మల్లికార్జునుడి (శ్రీశైల మల్లికార్జునస్వామి) శివరాత్రి అన్నదానానికి కోడుమూరు గ్రామం నుంచి వందల ఎకరాలపై వచ్చే ఆదాయం, కొన్ని బంగారు వరహాలను కేటాయించినట్లు శాసనంలో ఉంది. అయితే శృంగేరిలో ఉన్న శిలాశాసనాల మీద రెండు సముద్రాల మధ్య రాజ్యానికి హరిహర రాయలు రాజు అని నమోదై ఉన్నది. కానీ తాజాగా కనుగొన్న ఈ శాసనంలో హరిహరరాయలు మూడు సముద్రాల మధ్య సామ్రాజ్యానికి అధిపతి అని ఉండడం చరిత్రకారులను అబ్బురపరుస్తోంది. ఈ శిలాశాసనంలో కోడుమూరు పూర్వనామం కొలుముర అని ఉంది. ఈ శిలాశాసనాన్ని భారతీయ పురావస్తుశాఖ డైరెక్టర్ మునిరత్నంరెడ్డి ద్వారా కన్నడ నుంచి తెలుగులో తర్జుమా చేయించి ప్రభుత్వ రికార్డుల్లో నమోదు చేయించినట్లు మల్లేష్‌నాయుడు ఆంధ్రజ్యోతికి తెలియజేశారు.


రాతి ఫలకానికి ఇరువైపులా లిపి

పుస్తకాల ఆవిష్కరణ

కర్నూలు కల్చరల్, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): కర్నూలు టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు, నంది అవార్డు గ్రహీత పత్తి ఓబులయ్య రచించిన రెండు పుస్తకాలను ప్రకాశం జిల్లా గిద్దలూరులో ఎమ్మెల్యే ముత్తముల అశోక్‌రెడ్డి ఆవిష్కరించారు. సోమవారం గిద్దలూరులోని ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పత్తి ఓబులయ్య రాసిన 'సెల్లు పురాణం', 'జగదేకసుందరి సామా' పుస్తకాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ గిద్దలూరు నియోజిక వర్గంలోని జల్లివారి పుల్లలచెరువు గ్రామానికి చెందిన పత్తి ఓబులయ్య విద్యావంతునిగా ఎదిగి, కర్నూలులో గత 50 ఏళ్లుగా నివాసం ఉంటూ నటునిగా, రచయితగా, నంది అవార్డుల గ్రహీతగా రాణించడం అభినందనీయమని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన రంగస్థల ప్రముఖ నటీమణులు రత్నశ్రీ, తిరుమల తేజలను కూడా సత్కరించి, నగదు బహుమతులను అందజేశారు. అనంతరం ఓబులయ్యను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మున్సిపల్ ఛైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, రమేష్, ఎలమంద, గురుమూర్తి, పుట్టా మహేష్ పాల్గొన్నారు.


రచయిత పత్తి ఓబులయ్యను సత్కరిస్తున్న గిద్దలూరు ఎమ్మెల్యే

మహానంది మాస్టర్ ప్లాన్ అమలుకు సహకరించండి

- సీఎంకు ఎమ్మెల్యే, ఈఓల వినతి
- ఉత్సవాలకు ఆహ్వానం


ముఖ్యమంత్రికి ఆహ్వాన పత్రికను అందచేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి

మహానంది, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): మహానంది ఆలయ అభివృద్ధిలో భాగంగా రూపొందించిన మాస్టర్‌ప్లాన్‌కు సహకరించాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆలయ ఈఓ నల్లకాల్వ శ్రీనివాస రెడ్డిలు సీఎం చంద్రబాబు నాయుడును కోరారు. ఈ మేరకు సోమవారం అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో సీఎంను కలిసిన వారు మహానంది శివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఈఓలు సీఎంకు ఆహ్వానపత్రికను అందజేశారు. అదేవిధంగా ఆలయ అర్చకులు వేదాశ్వీరచనం పలికి సత్కరించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ మహానంది ఆలయ అభివృద్ధికి తప్పక సహకరిస్తానని హామీనిచ్చారు. చంద్రబాబును కలిసిన వారిలో వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వరశర్మ, అర్చకులు శంకరయ్యశర్మ తదితరులు ఉన్నారు.

వైభవంగా బ్రహ్మంగారి రథోత్సవం

- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- హాజరైన ఎంపీ బస్తిపాటి, ఎమ్మెల్యే కేఈ
- భక్తులతో కిక్కిరిసిన పత్తికొండ


పత్తికొండలో అశేషజన సందోహం నడుమ సాగుతున్న రథోత్సవం

పత్తికొండ, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): శ్రీమత్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి రథోత్సవం సోమవారం పత్తికొండ పట్టణంలో కన్నుల పండువగా సాగింది. వేలాదిగా హాజరైన భక్తులతో పట్టణం కిక్కిరిసింది. రథోత్సవం సందర్భంగా పెద్దాంజనేయస్వామి ఆలయం వద్ద స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసిన రథంపై వీరబ్రహ్మేంద్రస్వామిని ఉంచి రథాంగ పూజలు నిర్వహించారు. ఈ రథోత్సవానికి ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, మాజీ డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి, మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. పెద్దాంజనేయస్వామి దేవాలయం నుంచి ప్రారంభమైన రథోత్సవం వడ్డేవారికట్ట వరకు చేరుకుంది. అక్కడినుండి తిరిగి తేరుబజార్ చెన్నకేశవస్వామిదేవాలయం వరకుసాగింది. ఆనవాయితీ ప్రకారం భక్తులు తేరులో ఉత్సవమూర్తులకు అరటిపళ్లను విసిరి మొక్కులు తీర్చుకున్నారు. బ్రహ్మంగారి రథోత్సవ కార్యక్రమాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలిరావడంతో తేరుబజార్, పాతపేట మెయిన్‌రోడ్‌తో పాటు ఇతర వీధులన్ని కిక్కిరిశాయి. భక్తులకు ఇబ్బందులు కలగకుండా డీఎస్పీ వెంకట్రామయ్య నేతృత్వంలో సీఐలు జయన్న, పులిశేఖర్, మధుసూదన్‌లు బందోబస్తు నిర్వహించారు. ఈ రథోత్సవంలో ఆర్డీవో భరత్‌నాయక్, సర్పంచ్ కొమ్ముదీపిక, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, సీనియర్ నాయకులు సాంబశివారెడ్డి, బత్తిని వెంకట్రాముడు, మనోహర్‌చౌదరి, ప్రమోద్‌కుమార్‌రెడ్డి, కేఈ నందీశ్వర్‌గౌడ్, కేఈ రుద్రగౌడ్, తిరుపాల్, రామానాయుడు, బత్తిని లోక్‌నాథ్, టీటీ గోవిందు, ఆలయ నిర్వాహకులు ఎల్లారెడ్డి, తుప్పటి నాగన్న, న్యాయవాది సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


రథోత్సవాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ బస్తిపాటి, ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు

రమణీయం.. రేణుకా ఎల్లమ్మ రథోత్సవం

వేలాది మంది భక్తులతో కిక్కిరిసిన కోసిగి


పూజలందుకుంటున్న రేణుకా ఎల్లమ్మ

కోసిగి, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): కొలిచేవారికి కొంగుబంగారంగా విరాజిల్లుతున్న కోసిగి రేణుకా ఎల్లమ్మ రథోత్సవం సోమవారం సాయంత్రం అశేష జనవాహిని మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఈ రథోత్సవానికి ఎమ్మెల్సీ బీటీ నాయుడు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి, ఆయన తనయుడు దివాకర్ రెడ్డి, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి హాజరై అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం నుంచే రేణుకా ఎల్లమ్మదేవికి ఆలయ అర్చకులు మూర్తిగౌడు, గౌడీష్‌గౌడు కుంకుమార్చన, మంగళహారతి, పుష్పాలంకరణ వంటి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మన రాష్ట్రంతో పాటు తెలంగాణ, కర్ణాటక ప్రాంతాల నుంచి వేలాది భక్తులు తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారికి నైవేద్యంగా కుడుములు, గుగ్గిళ్లు, కల్లు, ఉప్పు సమర్పించారు. దొరల వంశస్థులు పూర్ణకుంభంతో వచ్చి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం రథోత్సవం ముందుకు కదిలింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్రబాబు, కోసిగి సీఐ మంజునాథ్, ఎస్ఐ చంద్రమోహన్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, టీడీపీ లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు న్యాయవాది వీరేష్, అయ్యన్న, చిన్నతాయన్న, భరద్వాజశెట్టి, రవితేజ శెట్టి, హనుమంతు, వీరారెడ్డి, పంపాపతి, జ్ఞానేష్, చింతలగేని నర్సారెడ్డి ఉన్నారు.



ఉత్సవానికి హాజరైన టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, రథోత్సవం ఎదుట పూజలు చేస్తున్న రాఘవేంద్రరెడ్డి


అశేష జనవాహిని మధ్య రథంపై ఊరేగుతున్న రేణుకా ఎల్లమ్మ

ఓర్వకల్లులో అక్రమ రిజిస్ట్రేషన్లు

- ఒకే సర్వే నెంబరుపై ఇద్దరి పేరిట రిజిస్ట్రేషన్
- కార్యాలయం ఎదుట బాధితురాలి నిరసన


ఓర్వకల్లు సబ్ స్టేషన్ ఎదురుగా నిరసన తెలుపుతున్న బాధితురాలు, వామపక్ష నాయకులు

ఓర్వకల్లు, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): ఓర్వకల్లు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమ రిజిస్ట్రేషన్లు జోరుగా కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నంద్యాల జిల్లా నంద్యాల మండలం గిద్దలూరు గ్రామానికి చెందిన కె. లక్ష్మీశాంతి కుమారి మండలంలోని ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన దస్తగిరి పొలం 298/1 సర్వేలో 1.50 సెంట్ల భూమిని రూ.10 లక్షలకు కొన్నారు. ఓర్వకల్లు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆమె పేరుతో రిజిస్ట్రేషన్ అయింది. ఇదే సర్వే నెంబరును గంగుల ఆదినారాయణ పేరుతో రెండో రిజిస్ట్రేషన్ జరిగినట్లు తెలుస్తోంది. దీనిపై కే. లక్ష్మీశాంతి కుమారి సోమవారం తహసీల్దార్ విద్యాసాగర్, ఎస్ఐ సునీల్‌కు ఫిర్యాదు చేసి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టింది. ఆమెకు ఆర్‌బీఎఫ్ రాష్ట్ర నాయకుడు రవీంద్ర నాయక్, సీపీఐ మండల కార్యదర్శి రమేష్ అండగా నిలిచారు. లక్ష్మీశాంత కుమారికి 17-05-203న రిజిస్ట్రేషన్ అయిందని, అదే స్థలాన్ని ఇటీవల కొత్తగా మళ్లీ రిజిస్టర్ చేశారని అన్నారు. రెండో రిజిస్ట్రేషన్‌కు కారణమైన సబ్ రిజిస్ట్రార్, డాక్యుమెంటు రైటరుపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో నిరసనను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఓర్వకల్లు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమ రిజిస్ట్రేషన్లు జోరుగా సాగుతున్నాయని, వాటిపై నిఘా పెట్టాలని వారు డిమాండ్ చేశారు.

నేటి నుంచి లాంగ్వేజ్ ఫెస్టివల్స్

కర్నూలు ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 17: (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఈ నెల 18 నుంచి 21 వరకు లాంగ్వేజ్ ఫెస్టివల్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ తెలిపారు. ఫిబ్రవరి 18న ఇంగ్లీషు లాంగ్వేజ్, 19న సంస్కృతం, హిందీ, ఉర్దూ, 20న గిరిజన బాషా, కన్నడ, తమిళం, ఒడియా, 21న తెలుగు భాష ఫెస్టివల్స్ నిర్వహించాలన్నారు. ఆదోని డివిజన్‌లో కన్నడ మాధ్యమం పాఠశాలలు ఉన్నందువలన ఆ ప్రాంతంలో కన్నడ భాషకు సంబంధించిన బాషాకృత్యాలు చేయాలన్నారు. తోలుబొమ్మలు, అద్భుత కథలు, గానం, క్విజ్ పోటీల వంటి భిన్నమైన కార్యకలాపాలను పిల్లల్లో అభివృద్ధి చేయడం కోసం ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 372 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు రూ.1.86 లక్షలు పాఠశాలల ఖాతాలకు నిధులు జమ చేసినట్లు తెలిపారు. కార్యక్రమాల నివేదికలను మండలాల విద్యాశాఖ అధికారుల ధృవీకరణతో జిల్లా కార్యాలయానికి పంపాలని డీఈవో వివరించారు.

రసాయనాల వాడకంపై ఉప లోకాయుక్త ఆగ్రహం

కర్నూలు లీగల్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): పండ్లను కృత్రిమంగా పక్వం చేసేందుకు రసాయనాలు వాడటం పట్ల రాష్ట్ర ఉప లోకాయుక్త పి. రజని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాదుకు చెందిన జే. గోవర్ధన్ రెడ్డి ఈ మేరకు దాఖలు చేసిన ఫిర్యాదులపై రాష్ట్ర ఉప లోకాయుక్త ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించింది. రాష్ట్రంలో మామిడి పండ్ల పక్వానికి వ్యాపారులు క్యాల్షియం కార్బైడ్, ఇథలైన్ గ్యాస్ వంటి రసాయనాలు వాడుతున్నారని, దీంతో వినియోగదారులు అనారోగ్యాలకు గురవుతున్నారని గత ఏడాది లోకాయుక్తకు ఓ ఫిర్యాదు వచ్చింది. దీనిపై రాష్ట్ర ఉప లోకాయుక్త తీవ్రంగా స్పందించి పండ్ల పక్వానికి రసాయనాలు వాడటం చట్టవ్యతిరేకమని బాధ్యులపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ మేరకు జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఈ కమిటీలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్, మార్కెటింగ్ శాఖ సహాయ డైరెక్టర్, మున్సిపల్ కమిషనర్లు, హార్టికల్చర్ సహాయ డైరెక్టర్ మెంబర్లుగా ఉండాలని ఉప లోకాయుక్త తన ఆదేశాలలో పేర్కొన్నారు.

ఎస్సీ హాస్టల్ తనిఖీ


విద్యార్థుల సమస్యలను తెలుసుకుంటున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి జి. కబర్ధి

కర్నూలు లీగల్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): కల్లూరు మండలం పెద్దపాడులోని ప్రభుత్వ ఎస్సీ హాస్టల్, దామోదరం సంజీవయ్య బాలసదన్ హాస్టళ్లను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయాధికారి జి. కబర్ధి సోమవారం తనిఖీ చేశారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఆయన హాస్టళ్లలోని సౌకర్యాలు, ఆహార నాణ్యత పరిశుభ్రతను పరిశీలించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఆ తర్వాత కార్యాలయాలకు సంబంధించిన రిజిస్టర్లను ఆహార నాణ్యతను ఆయన తనిఖీలు చేశారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి కూడా పాల్గొన్నారు.

ఫ్యామిలీ కౌన్సెలింగ్‌తో ఒక్కటైన దంపతులు

- పోలీసులకు మిఠాయిలు పంచిన మహిళ తండ్రి



పోలీసుల సమక్షంలో ఒక్కటైన దంపతులు

ఆత్మకూరు, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాల కారణంగా రెండేళ్లుగా దూరంగా ఉంటున్న దంపతులు ఆత్మకూరు పోలీసుల ఫ్యామిలీ కౌన్సెలింగ్ ద్వారా ఒక్కటయ్యారు. ఇందుకు సంబంధించి అర్బన్ సీఐ రాము తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆత్మకూరు మండలంలోని శ్రీపతిరావుపేట గ్రామానికి చెందిన హేమలతకు తెలంగాణ రాష్ట్రంలోని గద్వాల జిల్లాలో గల సుల్తానాపురం గ్రామానికి చెందిన హరీష్‌తో ఐదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఒక కుమార్తె ఉంది. అయితే కుటుంబంలో నెలకొన్న కలహాల కారణంగా రెండేళ్లుగా వారు విడిపోయారు. అయితే తన కుమార్తెను, అల్లుడిని కలపాలని హేమలత తండ్రి ఆత్మకూరు పోలీసులను ఆశ్రయించడంతో అర్బన్ సీఐ రాము ప్రత్యేక చొరవ తీసుకుని రెండుసార్లు ఫ్యామిలీ కౌన్సెలింగ్ ఇచ్చారు. సోమవారం ఇరువురు భార్యాభర్తలను పోలీసుస్టేషన్‌కు పిలిపించి సర్దిచెప్పారు. కుమార్తె కాపురం చక్కదిద్దడంతో హేమలత తండ్రి సుబ్బారెడ్డి పోలీసు స్టేషన్‌లో మిఠాయిలు పంచి ఆనందం వ్యక్తం చేశారు.

హత్య చేశారా? మాయం చేశారా?

యూట్యూబర్ తిరుమలరెడ్డి ఉదంతంపై అనుమానాలు


హంద్రీనీవా కాలువలో గాలిస్తున్న పోలీసులు


తిరుమల్ రెడ్డి (ఫైల్)

మద్దికెర, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): బీవీఆర్ యూట్యూబర్ తిరుమల్ రెడ్డి ఉదంతం చర్చనీయాంశంగా మారింది. మద్దికెర గ్రామ శివారులోని బుగ్గ సంగమేశ్వరి ఆలయ పరిసరాల్లోని హంద్రీనీవా కాలువ సమీపాన ఆయన చెప్పులు, సెల్‌ఫోన్, బైక్ కనిపించాయి. ఆయనను హత్య చేసి కాలువలో పడేశారా..? లేక మాయం చేశారా? అనేది తెలియాల్సి ఉంది. మద్దికెర గ్రామానికి చెందిన వెంకటరెడ్డి, సౌభాగ్యలక్ష్మి దంపతుల కుమారుడైన బోగోలు తిరుమలరెడ్డి గత కొన్నేళ్లుగా వివిధ యూట్యూబ్ చానళ్లలో పని చేస్తూ ఇటీవల సొంతంగా బీవీఆర్ యూట్యూబ్ చానల్ ఏర్పాటు చేసుకున్నారు. తిరుమల్‌రెడ్డి భార్య కావ్యతో కలిసి గుంతకల్లులో నివసిస్తున్నారు. యూట్యూబ్ చానల్‌తోపాటు బీవీఆర్ పత్రికను ప్రచురించి గుంతకల్లు, మద్దికెర ప్రాంతాల్లో అందుబాటులోకి తీసుకొస్తున్నారు. గుంతకల్లులో కాపురం ఉంటున్నప్పటికీ మద్దికెర గ్రామ శివారులోఉన్న తమ వ్యవసాయ తోటలో పనులు చేయిస్తూ వచ్చాడు. అందులో భాగంగా సోమవారం ఉదయం సుమారు 7 గంటల ప్రాంతంలో వ్యవసాయ తోటకు బయల్దేరినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత ఆయన కనిపించకుండాపోయాడు. తిరుమల్‌రెడ్డి సెల్‌ఫోన్, ద్విచక్రవాహనం, చెప్పులు హంద్రీ నీవా సమీపంలో కనిపించాయి. అయితే ద్విచక్రవాహనం నుజ్జునుజ్జు అయింది. దీన్ని బట్టి ఎవరైనా దాడి చేసి కిడ్నాప్ చేశారా.. లేక హత్య చేసి హంద్రీనీవా కాలువలో పడేశారా? అనే సందేహం కలుగుతోంది. సంఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలి స్తే ద్విచక్రవాహనం పడిన పది అడుగుల దూరం మనిషిని లాక్కెళ్లినట్లు ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. అంతేగాక తిరుమల్ రెడ్డి కట్టుకున్న పంచ ముక్క అక్కడ కనిపిస్తోంది. తిరుమల్ రెడ్డికి పదెకరాల వ్యవసాయ పొలం, ఒక్కగానొక్క కూతురు మౌని ఉన్నారు. డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిసర ప్రాంతాలను పరిశీలించారు. కాలువలో గజ ఈతగాళ్లతో వెతికించినప్పటికీ మృతదేహం ఆనావాళ్లు లభించలేదు. అలాగే అనంతపురం నుంచి డాగ్ స్క్వాడ్ ద్వారా సంఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

2.77 ఎకరాల భూమి కబ్జా చేశారు

- న్యాయం చేయాలని ఎమ్మెల్యేకు బాధితుల మొర


ఎమ్మెల్యేతో మొరపెట్టుకుంటున్న బాధితులు

ఆదోని, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): ఆదోని పట్టణ శివారులోని మండిగిరి పంచాయతీ పరిధిలోని సర్వే నెంబరు 447లో 2.77 ఎకరాల భూమిని వైసీపీ నాయకులు కబ్జా చేశారని వెంకన్నపేటకు చెందిన మల్లికార్జున, నాగేంద్రమ్మ కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఎమ్మెల్యే పార్థసారథిని సోమవారం ఆదోనిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి మొరపెట్టుకున్నారు. తమకు తాతముత్తాతల కాలం నుంచి వారసత్వంగా వస్తున్న భూమిని కబ్జా చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఈ స్థలం విలువ రూ.20 కోట్లు పైగా ఉందని చెప్పారు.

భూ కబ్జాదారులను వదిలిపెట్టం: ఎమ్మెల్యే పార్థసారథి

భూ కబ్జాదారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే పార్థసారథి హెచ్చరించారు. ఆయన ఎమ్మెల్యే మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో ఉన్న జయరాంరెడ్డి అనే వ్యక్తి అప్పటి ఎమ్మెల్యే సాయి ప్రసాద్‌రెడ్డికి తొత్తుగా మారి అక్రమాలకు పాల్పడ్డాడని మండిపడ్డారు. ఆదోని డివిజన్‌లో జయరామిరెడ్డి బాధితులు అనేకమంది ఉన్నారని, వారందరూ సబ్ కలెక్టర్‌కు ఉత్తరం ద్వారా ఫిర్యాదు చేస్తే పేర్లు బయట పెట్టకుండా విచారణ చేసి న్యాయం చేస్తామని చెప్పారు. సర్వే నెంబరు 447పై పూర్తి అయ్యేదాకా మరొకరికి రిజిస్ట్రేషన్ చేయవద్దని కలెక్టర్‌తో పాటు జిల్లా రిజిస్ట్రార్‌కు లేఖ రాస్తున్నట్లు తెలిపారు. ఆదోనిలో ఉన్న విలువైన భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని, ఆ తరువాత ఆ పొలాన్ని మరొకరికి విక్రయిస్తున్నారని అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో భూ మాఫియా రాజ్యమేలిందని, ఎవరి భూములు ఆక్రమించుకున్నారో వారందరూ తనకు ఫిర్యాదు చేస్తే న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. రాజకీయ పలుకుబడితో కబ్జాలు చేశారని, ఇప్పటి వరకు 30మంది కబ్జాదారుల పేర్లు బయట పెట్టారని చెప్పారు. మరో 60 నుంచి 70 మంది వరకు భూ కబ్జాదారులు ఉన్నట్లు సమాచారం ఉందని, వారి వివరాలు కడా సేకరిస్తున్నట్లు తెలిపారు. వారు కబ్జాలకు ఎక్కడ పాల్పడ్డారో పూర్తి వివరాలతో బయట పెడతానన్నారు. ప్రస్తుతం సర్వే నెం.447లో ఉన్న 2.77 ఎకరాలను కార్వన్ పేటకుచెందిన కత్తి రవి అనే వ్యక్తిపై రిజిస్ట్రేషన్ అయ్యిందని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూమిని ఇలా మరొకరికి రిజిస్ట్రేషన్ చేయడంపైన కూడా విచారణ చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఏపీ కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, మధు, ఉపేంద్ర, నాగరాజుగౌడ్, తదితరులు ఉన్నారు.

సీమ ప్రాజెక్టులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలి

- కర్నూలులోనే కృష్ణా బోర్డు ఏర్పాటు చేయాలి
- ఎన్టీఆర్ చేపట్టిన ప్రాజెక్టులు 40 ఏళ్లైనా పూర్తి చేయలేదు
- భారతీయులను అమెరికా బేడీలతో తీసుకురావడం అనాగరికం
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

కర్నూలు, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే బడ్జెట్ 2025-26లో రాయలసీమ ప్రాజెక్టులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1985లో ఆనాటి సీఎం ఎన్టీఆర్ హంద్రీనీవా, గాలేరు-నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారని, 40 ఏళ్లు గడిచినా ఇప్పటికీ అవి పూర్తి కాలేదని అన్నారు. కర్నూలులో కృష్ణా బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. గత సీఎం జగన్ విశాఖలో పెట్టాలనుకుంటే, ప్రస్తుత సీఎం చంద్రబాబు అమరావతిలో పెడుతామని అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలకు కృష్ణా జలాలు మళ్లించే ప్రధాన వ్యవస్థ ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉందని, కృష్ణా బేసినలో ఏపీ, తెలంగాణ నిర్మించిన ప్రాజెక్టులు కర్నూలుకు దగ్గరలో ఉన్నాయని ఇక్కడే కృష్ణా బోర్డు కార్యాలయం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. హైకోర్టు బెంచ్ కర్నూలు ఏర్పాటుకు టీడీపీ కూటమి ప్రభుత్వం సన్నాహాలు చేస్తే.. కొందరు హైకోర్టును ఆశ్రయించడం సరైంది కాదన్నారు. హంద్రీనీవా కాలువ సీసీ లైనింగ్‌కు సీపీఐ వ్యతిరేకమని, 6 వేల క్యూసెక్కులకు కాలువను విస్తరించాలని డిమాండ్ చేశారు. తద్వారా భూగర్భ జలాలు పెరిగి బోరుబావుల ద్వారా మెట్ట పొలాకు సాగునీరు, గ్రామాలకు తాగునీటి సమస్య తీరుతుందని తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వం హంద్రీ నీవా ఫేజ్-2 కింద అనంతపురం జిల్లాలో చేపట్టబోయే లైనింగ్ పనులను ఉప సంహరించుకోవాలని, కాలువ విస్తరణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లాలో ఒక్కటే 2.50 లక్షల కుటుంబాలు గుంటూరు, తెలంగాణ ప్రాంతాలకు మిరప కోత, పత్తి తీత పనులకు వెళ్లారంటే కరువు దుర్భిక్ష పరిస్థితులు ప్రజలను ఎలా వెంటాడుతున్నాయో అర్థం చేసుకోవచ్చని అన్నారు. గత ప్రభుత్వంలో అప్పటి సీఎం జగన్ సీమ ప్రాజెక్టుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వ్యవహరించారని, చంద్రబాబు ప్రభుత్వం కూడా అదే దారిలో నిర్లక్ష్యం చేస్తే ప్రాజెక్టుల సాధన కోసం సీపీఐ దశవారి ఆందోళనలకు సిద్ధం కావాల్సి వస్తుందని గుర్తు చేశారు. కర్నూలు జిల్లాలో వేదవతి, ఆర్డీఎస్ కుడి కాలువ పనులు తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వంతో చర్చించి గుండ్రేవుల జలాశయం నిర్మాణం చేపడితే కేసీ కాలువ ఆయకట్టు, ఎగువ జలాలు ఆధారంగా కరువు పల్లెలను సస్యశ్యామలం చేసే అవకాశం ఉందని, ఆ దిశగా టీడీపీ కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, లెనిన్‌బాబు, సీనియర్ నాయకులు జగన్నాథం, జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప, నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

28 నుంచి రోజా దర్గా ఉరుసు


రోజా దర్గా ఉరుసు మహోత్సవాల పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దర్గా పీఠాధిపతి, మత పెద్దలు

కర్నూలు కల్చరల్, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): కర్నూలులో ఐదు వందల ఏళ్లకు పైగా విరాజిల్లుతూ, చారిత్రక దర్గాగా చరిత్రకెక్కిన రోజా దర్గాలో 535వ ఉరుసు మహోత్సవాలు ఈనెల 28 నుంచి మార్చి 2 వరకు నిర్వహిస్తున్నట్లు దర్గా పీఠాధిపతి సయ్యద్‌షా జమాల్‌వుల్లా ఖాద్రి అల్ జీలాని అల్ ఇస్హాఖీ వెల్లడించారు. సోమవారం దర్గా ఆవరణలో ఉరుసు ఉత్సవాల పోస్టర్లను ఆయన ముస్లిం మతపెద్దలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ రోజా దర్గా ఐదు వందల ఏళ్లకు పైగా హిందూ, ముస్లింల మతసామరస్యానికి ప్రతీకగా ఉందన్నారు. రోజా దర్గాలో సమాధిని పొందిన బాబా హజ్రత్ సయ్యద్ షా ఇస్హాఖ్ సనావుల్లా ఖాద్రి ఎంతో మహిమాన్వితుడైన వారన్నారు. వేలాదిగా తరలివచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లు చేశామన్నారు. 28న సాయంత్రం 7 గంటలకు ఉరుసు ప్రారంభమవుతుందన్నారు. పీఠాధిపతి ఇంటి నుంచి భారీ ఊరేగింపుతో సంద్ ముఖద్దస్ (గంధము తీసుకుని వెళ్లే) కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మార్చి 1న రాత్రి 10 గంటలకు హైదరాబాదుకు చెందిన ప్రముఖ కళాకారులతో ఖవ్వాలి ఉంటుందన్నారు. మార్చి 2న ఉదయం 9 గంటలకు దర్గాలో జియారత్ కె ఫాతెహా కార్యక్రమం ఉంటుందన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం


మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ

పగిడ్యాల, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత వనములపాడు గ్రామంలోని శ్రీశైలం బ్యాక్ వాటర్‌లో సోమవారం మృతదేహం లభ్యమైంది. ఉదయం చేపల వేటకు వెళ్లిన కొంత మంది మత్స్యకారులు మృతదేహాన్ని గమనించి ముచ్చుమర్రి ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డికి సమాచారం ఇచ్చారు. దీంతో నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. నదిలో చేపలు పట్టేందుకు వచ్చిన వలస మత్స్యకారుడిని చంపి నదిలో పడవేసి ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. మృతదేహం కుళ్లిపోయి ఉండటంతో పది రోజుల క్రితం ఘటన జరిగి ఉండవచ్చని అన్నారు. నదిలో నీరు తగ్గిపోవడంతో మృతదేహం బయటపడినట్లు తెలిపారు. మృతుడి వయస్సు 40 ఏళ్లు ఉండవచ్చునని, మృతుడు బ్లూ కలర్ టీషర్టు, తెల్ల గీతలు కలిగిన నల్లరంగు చొక్కా ధరించి ఉన్నాడని చెప్పారు. మృతుడి నడుముకి మలతాడు, మరో తాడుతో గోనెసంచిలో రాళ్లతో కట్టి పడేశారు. నదీతీరం వెంట స్థావరాలు ఏర్పాటు చేసుకొని చేపల వేట సాగిస్తున్న మత్స్యకారులను విచారిస్తామని పోలీసులు తెలిపారు. వీఆర్వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించినట్లు తెలిపారు.

నంద్యాల

నంద్యాల, నందికొట్కూరు, శ్రీశైలం, పాణ్యం

సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే బుడ్డా



సీఎం చంద్రబాబుకు సమస్యలు వివరిస్తున్న ఎమ్మెల్యే బుడ్డా

ఆత్మకూరు, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): అమరావతిలోని వెలగపూడిలో గల క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబును సోమవారం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి, సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ప్రత్యేకించి వరదరాజ స్వామి ప్రాజెక్ట్ ఆధునీకరణతో పాటు సిద్ధాపురం ఎత్తిపోతల పథకంలో భాగంగా ఇందిరేశ్వరం, కృష్ణాపురం, శ్రీపతిరావుపేట, వెంకటాపురం గ్రామాల ఆయకట్టుకు ప్రత్యేక కెనాల్ నిర్మాణంతో 5446 ఎకరాలకు సాగునీరందించే అంశంపై చర్చించారు. అలాగే సిద్ధాపురం ఎత్తిపోతల ప్రధాన కాలువల లైనింగ్ నిర్మాణంతో పాటు అండర్ గ్రౌండ్ పవర్ కేబుల్ వల్ల ఎదురవుతున్న సమస్యను వివరించి ఓవర్ హెడ్ పవర్ కేబుల్ ఏర్పాటు అంశాలను వివరించారు. ఆత్మకూరు మున్సిపాలిటీలో నిలిచిన నాన్‌అమృత్ వాటర్ స్కీం పరిస్థితిని తెలియజేశారు. అంతేకాకుండా కేసీ కెనాల్ లైనింగ్, సిద్ధాపురం ఎత్తిపోతల పథకం వద్ద ఎన్టీఆర్ స్మృతివనం ఏర్పాటు తదితర విషయాలను సీఎం చంద్రబాబుతో చర్చించారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ శ్రీశైలం మండల ఇన్‌చార్జి యుగంధర్‌రెడ్డి ఉన్నారు.

'స్వచ్ఛాంధ్ర'పై దృష్టి సారించాలి: కలెక్టర్

నంద్యాల నూనెపల్లె, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని హాల్‌లో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం అమలుపై అధికారులకు సూచనలు ఇచ్చారు. నంద్యాలలోని రైతునగరం, చాపిరేవుల, బొమ్మలసత్రం, ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ తదితర ప్రాంతాల్లో సుందరీకరణ పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డిని కలెక్టర్ ఆదేశించారు. నంద్యాల-గిద్దలూరు రోడ్డులో ఖాళీ ప్రదేశాలన్నీ అపరిశుభ్రతతో నిండి ఉన్నాయని, వెంటనే వ్యర్థాలను తొలగించాలని ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది నిర్వహిస్తున్న సర్వేలు అధ్వానంగా ఉన్నాయని, పకడ్బందీ సర్వేల గణనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లాలో 20,500గృహాలకు హౌస్‌హోల్డ్ జియోట్యాగింగ్ పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. నంద్యాల, ఆళ్లగడ్డ, డోన్, బేతంచెర్ల మున్సిపాల్టీల్లో అధికంగా పెండింగ్‌లో ఉన్నట్లు ఆమె చెప్పారు. ఎంఎస్‌ఎంఈ యూనిట్లకు సంబంధించి 30వేల యూనిట్లు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని కూడా పూర్తి చేయాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ సంఘాల కంప్యూటరీకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది పనివేళలు, హాజరులో అవకతవకలు జరుగుతున్నాయని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. బాల సంజీవని యాప్‌లో 16వేల మంది చంటిపిల్లల ఆధార్ పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే పూర్తి చేయాలని ఐసీడీఎస్ పీడీని ఆదేశించారు. సమీక్షలో జేసీ, డీఆర్వో, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

'పాఠశాలల విలీనం వద్దు'

బండిఆత్మకూరు, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లోని స్పెషల్ స్కూళ్లను సమీపాల్లోని పాఠశాలల్లో విలీనం చేయవద్దని విద్యార్థుల తల్లి దండ్రులు, బంధువులు కోరారు. సోమవారం బండిఆత్మకూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం నాయకులు రత్నమయ్య, రాజు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. పాఠశాలలను విలీనం చేయటం ద్వారా చిన్న పిల్లలు దూరంగా వెళ్లి చదువుకోవాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ఉన్నతాధికారులు పరిశీలించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ పద్మావతమ్మకు వినతిపత్రం అందజేశారు.

ఘనంగా నిమిషాంబ దేవి ఆలయ వార్షికోత్సవం

నంద్యాల కల్చరల్, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): నంద్యాల పార్కురోడ్డులో వెలసిన నిమిషాంబాదేవి ఆలయంలో ఆలయ అధ్యక్షుడు వెంకన్నవర్మ ఆధ్వర్యంలో ఆలయ 9వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా సోమవారం ఉదయం అమ్మవారికి ఆలయ అర్చకులు లక్ష్మయ్య సుగంధద్రవాలతో అభిషేకాలు, కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు అశోక్, అనంత్, మాధవ్, సాయివర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే జయసూర్య

పగిడ్యాల, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎం.మనపురం గ్రామంలో ఉమామహేశ్వర సుబ్రమణ్య, నందీశ్వరస్వామి విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ వేడుకలు సోమవారం వైభవంగా నిర్వహించారు. నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సురేంద్రనాథ్‌రెడ్డి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, పలుచాని మహేశ్వరరెడ్డి, రమేష్‌రెడ్డి, చంద్రేస్, తదితరులు ఉన్నారు.

కమనీయం.. ఆత్మలింగేశ్వరుడి కల్యాణోత్సవం

ఆత్మకూరు, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పాతబస్టాండ్ సమీపంలో ఉన్న ఆత్మలింగేశ్వరుడి ఆలయ 10వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పార్వతీపరమేశ్వరుల కల్యాణోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. ఆత్మలింగేశ్వరుడి ఆలయంలో గోపూజ, గణపతిపూజ, లఘున్యాసపూర్వక రుద్రాభిషేకం, పంచామృతాభిషేకాలను శాస్త్రోక్తంగా జరిపించారు. అనంతరం మహా మంగళ హారతి నివేదించారు. రాత్రి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. భక్తులకు రాత్రి అల్పాహార వితరణను ఆలయ కమిటీ ఏర్పాటు చేసింది.

● మహాశివరాత్రి పర్వదిన వేడుకల్లో భాగంగా ఆత్మకూరు పట్టణంలో శివపార్వతుల గ్రామోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. శివస్వాములు పరమేశ్వర, పార్వతి, ఆంజనేయ, గణపతి, మణికంఠ, రాక్షస, నారద పరుశురామ తదితర వేషధారణతో అలరించారు. అంతకు ముందు అయ్యప్పస్వామి ఆలయంలో శివ స్వాముల ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహ లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివస్వాములకు శ్రీశైలం ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ వంగాల శివరామిరెడ్డి స్థానిక ఈ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మంటపంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

● కార్మిక సంఘాల డిమాండ్



నంద్యాల తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

నంద్యాల రూరల్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ అనుబంధ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ ప్రియదర్శినికి వినతి పత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలన్నారు. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, అద్దె గదుల్లోని భవనాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని, టీఏ, కూరగాయల బిల్లులు, మెనూ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకొని రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయింపు పెంచాలని కోరారు. అర్బన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు రవణమ్మ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు తోట మద్దులు, జిల్లా కార్యదర్శులు వెంకటలింగం, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు నిర్మల, సునిత, నాగరాణి, గోస్పాడు, పాణ్యం, గడివేముల అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

ఆత్మకూరు: తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు గత ఏడాది అంగన్‌వాడీలు తలపెట్టిన సమ్మెలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అమలు చేయాలని సీఐటీయూ నాయకులు రామ్‌నాయక్, ఏపీఅంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు మంజుల, లక్ష్మీదేవీ, రవణమ్మ డిమాండ్ చేశారు. సోమవారం అంగన్‌వాడీలు పట్టణంలో ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సూపర్‌వైజర్లకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఐసీడీఎస్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రాన్ని అందజేశారు. ఆయా సంఘాల నాయకులు రణధీర్, స్వాములు, ఇస్మాయిల్, ప్రియాంక, రమాదేవీ, భారతి, రవణమ్మ, విజయలక్ష్మీ, లక్ష్మీకుమారి తదితరులు ఉన్నారు.

నందికొట్కూరు: అంగన్‌వాడీలకు కనీస వేతనం పెంచాలని అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు యేసురత్నం డిమాండ్ చేశారు. సోమవారం సీఐటీయూ, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. సీఐటీయూ పట్టణ కార్యదర్శి గోపాలకృష్ణ, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నందికొట్కూరు ప్రాజెక్టు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మదర్‌బీ, శివలక్ష్మి, సీఐటీయూ నాయకులు ఉస్మాన్ బాషా, ఫక్కీర్ సాహెబ్, నాయకురాళ్లు సాజిదా, లక్ష్మీ, సరస్వతి, రమణబాయ్, మహేశ్వరమ్మ, శ్యామలమ్మ, అనురాధ, శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు రావాలని కలెక్టర్‌కు ఆహ్వానం

నంద్యాల మున్సిపాలిటీ/శ్రీశైలం, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): శ్రీశైలంలో జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలంటూ శ్రీశైల దేవస్థాన వేదపండితులు కలెక్టర్ రాజకుమారి, జేసీ విష్ణుచరణ్‌ను ఆహ్వానించారు. సోమవారం కలెక్టర్, జేసీలను వారి వారి కార్యాలయాల్లో కలిసిన ఏఈవో మోహన్, వేదపండితులు ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జేసీలను వేద మంత్రాలతో ఆశీర్వదించారు. వేదపండితుల వెంట ఆలయ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున ఉన్నారు.

'ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోండి'

పాములపాడు, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): మండలంలో ఈ నెలలో రెండు విడతలుగా ఎనిమిది రోజుల పాటు ఆదార్ కేంద్రాలను నిర్వహిస్తున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో చంద్రశేఖర్ సూచించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 18న పాములపాడు, 19న వాణాల, 20న మద్దూరు, 21న మిట్టకందాల గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 24న బానుముక్కల, 25 జానకచెర్ల, 27న ఎర్రగూడూరు, 28న చెలిమిళ్ళ గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కాటసాని దంపతుల పూజలు

ఆత్మకూరు రూరల్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు మండలంలోని ఇందిరేశ్వరం గ్రామ సమీపంలో గల నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన గుప్త మల్లేశ్వర క్షేత్రాన్ని సోమవారం పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి దంపతులు దర్శించుకున్నారు ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే శివస్వాములు సైతం గుమితం ఆలయంలో సోమవారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. వైసీపీ నాయకులు రాజగోపాల్ తదిరతులు ఉన్నారు.

'నమోదు చేసుకోవాలి'

వెలుగోడు, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): రైతులు విశిష్ట సంఖ్య కోసం నమోదు చేసుకోవాలని ఏవో పవన్ సూచించారు. మోత్కూరు గ్రామంలో నిర్వహిస్తున్న ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను సోమవారం ఆయన పరిశీలించారు. వ్యవసాయ సిబ్బంది, రైతులు ఉన్నారు.

'సమన్వయంతో పని చేయాలి'

గడివేముల, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపంలో వెలసిన దుర్గాభోగేశ్వర ఆలయంలో ఈనెల 25 నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తహసీల్దార్ వెంకటరమణ సూచించారు. గడివేముల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో వాసుదేవగుప్త, ఎస్ఐ సీసీ నాగార్జున్‌రెడ్డి, దుర్గా భోగేశ్వర ఆలయ ఈవో రామానుజన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పవన్‌కుమార్, ఉత్సవ కమిటీ సభ్యులు, వైద్యశాఖ సిబ్బంది సమావేశమయ్యారు. మహాశివరాత్రి సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, భక్తులకు ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాలపై చర్చించారు. ఆలయ సిబ్బంది, రెవెన్యూశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

'వచ్చే నెల 1 వరకు రుసుము లేదు'

ఆత్మకూరు, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): ఫిబ్రవరి 17 నుంచి మార్చి 1వ తేది వరకు రుద్రకోడూరు క్షేత్రానికి వెళ్లే భక్తుల నుంచి రుసుము వసూలు చేయబోమని బైర్లూటి రేంజ్ అధికారి కృష్ణప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ భక్తుల వినతి మేరకు నల్లమల అటవీ ప్రాంతంలో గల రుద్రాణి సమేత రుద్రకోటేశ్వర స్వామి క్షేత్రానికి వెళ్లే భక్తుల నుంచి పర్యావరణ రుసుము వసూళ్లను నిలిపివేసినట్లు తెలిపారు. భక్తుల విజ్ఞప్తుల దృష్ట్యా అటవీ శాఖ ఉన్నతాధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అయితే భక్తులు పర్యావరణానికి విఘాతం కలిగించకుండా అటవీ మార్గంలో వెళ్లాలని కోరారు. ప్లాస్టిక్ కవర్లు, వన్యప్రాణులకు విఘాతం కలిగితే వ్యర్థాలను అడవిలో వేయవద్దని సూచించారు.

రేపు మున్సిపల్ బడ్జెట్ సమావేశం

నంద్యాల మున్సిపాలిటీ, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ బడ్జెట్ ప్రత్యేక సమావేశాన్ని బుధవారం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశంలో 2024-25 సవరించిన బడ్జెట్ అంచనాలతో పాటు 2025-25 సంవత్సరానికి బడ్జెట్ గురించి చర్చ ఉంటుంది. మున్సిపల్ కౌన్సిల్ మెంబర్లు అందరు ప్రత్యేక సమావేశానికి హాజరు కావాలని కమిషనర్ కోరారు.

20న మండల సర్వసభ్య సమావేశం

కొత్తపల్లి: కొత్తపల్లి మండలం సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 20న గురువారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మేరి సోమవారం తెలిపారు. గురువారం ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ సమావేశం ఎంపీపీ కిచ్చెన్నగారి కుసుమలత అధ్యక్షతన జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి జడ్పీటీసీ, ఎంపీటీసీలు, ఆయా గ్రామాల సర్పంచులు, కోఆప్షన్ సభ్యులు, మండలంలోని ఆయా శాఖల అధికారులు తప్పనిసరిగా మూడు నెలలకు సంబంధించిన అభివృద్ధి నివేదికలతో హాజరు కావాలని తెలిపారు.

ప్రసాదం తయారీలో నాణ్యత పాటించాలి

● ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

● అహోబిలం బ్రహ్మోత్సవాలపై సమీక్ష



సమీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అఖిలప్రియ

నంద్యాల రూరల్, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): అహోబిలం లడ్డూ ప్రసాదంలో నాణ్యత పాటించాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆదేశించారు. నంద్యాల ఆర్డీవో కార్యాలయంలో అహోబిలం బ్రహ్మోత్సవాలపై సోమవారం ఆర్డీవో విశ్వనాథ్ సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల తాను ఢిల్లీ వెళ్లినప్పుడు అహోబిలం లడ్డూను పలువురు ప్రముఖులకు ఇచ్చానని, అయితే ఆ లడ్డూల్లో బూజు ఆనవాళ్లు కనిపించాయని అన్నారు. మున్ముందు ఇలాంటి అపవాదుకు తావివ్వకుండా దేవాలయ సిబ్బంది లడ్డూ తయారీలో నాణ్యత పాటించాలన్నారు. లడ్డూలు లేవని తరచుగా బోర్డు పెడుతున్నారని, ఇది సరికాదని అన్నారు. అహోబిలంలో ఆక్రమణలను వెంటనే తొలగించాలన్నారు. ఆర్డీఓ జోక్యం చేసుకుంటూ ఆక్రమణదారులకు 7 రోజుల సమయం ఇచ్చి తొలగించాలని సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేవస్థానంలో భక్తులు భద్రపరుచుకునే క్లోక్ రూంలతో పాటు పార్కింగ్ స్థలాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సీఐ మురళీధర్ రెడ్డి కోరారు. సమీక్షలో పలు శాఖల అధికారులతో పాటు పీఠాధిపతులు, అహోబిలం దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

● బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు వైద్య సదుపాయం కోసం న్యూ వే ఫౌండేష్ చైర్మన్ గౌరు సుబ్బారెడ్డి, యూడీఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ మెడికల్ వాహనాన్ని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ నంద్యాలలో ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దిగువ అహోబిలం నుంచి ఎగువ అహోబిలానికి రోప్‌వేను తిరిగి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు.

కరాటే బెల్టుల ప్రదానం



కరాటేలో వివిధ బెల్టులు పొందిన క్రీడాకారులు

నంద్యాల హాస్పిటల్, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): జిల్లా స్పైస్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాలలోని శ్రీశైల పబ్లిక్ పాఠశాలలో ఆదివారం కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్ష నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 150 మంది మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు పసుపు, ఆరంజ్, ఆకుపచ్చ, నీలం బ్రౌన్ బెల్టులను పంపిణీ చేశారు. అసోసియేషన్ ఉపాధ్యక్షుడు షేక్ నబీరసూల్, జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్‌బాషా, అబ్దుల్లా జాఫర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మహానందిలో ప్రముఖులు

మహానంది, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): మహానంది ఆలయంలో సోమవారం పలువురు ప్రముఖులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతపురం జిల్లా పెనుగొండ పీఠాధిపతి శ్రీ కైలాసం గురూజీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఠాధిపతికి ఆలయ ముఖ మంటపం వద్ద వీరికి ఏఈవో యర్రమల్ల మధు, పర్యవేక్షకుడు శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ప్రధాన ఆలయాల్లో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపారు. నంద్యాల సీఐడీ, సైబర్ క్రైమ్ ఎస్పీ కృష్ణ ప్రసన్న ఆలయంలో పూజలు నిర్వహించారు. వీరిని వేదపండితులు ఆశీర్వదించగా అధికారులు శాలువాతో సన్మానించి ప్రసాదాలు అందజేశారు.

'నాణ్యమైన ఆహారం అందించాలి'

నందికొట్కూరు, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): పేదలకు కడుపునింపేందుకు ప్రారంభించిన అన్నా క్యాంటీన్‌లో నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని మున్సిపల్ కమిషనర్ నిర్వాహకులను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని అన్నా క్యాంటీన్‌ను ఆమె తనిఖీ చేశారు. ఉదయం అల్పాహారాన్ని ఆమె పరిశీలించి ఆమె స్వయంగా వడ్డించారు.

మకర తోరణం బహూకరణ

శ్రీశైలం, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): శ్రీశైలం దేవస్థానానికి సోమవారం కృష్ణా జిల్లాకు చెందిన ఎం.రామచంద్రరావు కుటుంబ సభ్యులతో కలసి బంగారుపూత కలిగిన మకరతోరణాన్ని బహూకరించారు. 250 గ్రాముల కలిగిన ఈ మకర తోరణం రూ. 24,45,000 విలువ చేస్తుందని భక్తులు తెలిపారు. తెనాలికి చెందిన కొడాలి కృష్ణచైతన్య 8 కేజీల వెండితో చేయించిన అఖండ దీపపు సెమ్మెను బహూకరించారు. దీని విలువ రూ. 8,46,000 అని భక్తులు తెలిపారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో మకరతోరణం, అఖండదీపాన్ని ప్రధాన అర్చకులు శివప్రసాద్‌స్వామి, ఉమానాగేశ్వరశాస్త్రి, పర్యవేక్షకులు సి. మధుసూదనరెడ్డి, కె. అయ్యన్న, ఆలయ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునకు అందజేశారు. ఈ సందర్భంగా భక్తులకు స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాలు, స్వామి, అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు.



భక్తులు అందజేసిన అఖండ దీపం



మకర తోరణాన్ని బహూకరిస్తున్న భక్తులు

సెలవుపై ఎస్పీ

నంద్యాల క్రైం, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): నంద్యాల ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సెలవుపై వెళ్లారు. ఈ నెల 16 నుంచి వచ్చే నెల 16వ తేదీ వరకు ఆయన సెలవుపై వెళ్లారు. దీంతో నంద్యాల ఎస్పీగా ఇన్‌చార్జి బాధ్యతలను కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ నిర్వహిస్తారని కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 17వ తేదీన నంద్యాల ఎస్పీ విధులకు హాజరు కానున్నారు.

నగదు అపహరణ

నంద్యాల క్రైం, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): నంద్యాల వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బైర్మల్ వీధిలో ఓ మహిళ పర్సులోనుంచి రూ.7వేల నగదు అపహరించిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. వన్‌టౌన్ పోలీసుల వివరాలివీ.. పట్టణంలోని కోటవీధికి చెందిన శివనాగమ్మ అనే మహిళ టైలరింగ్ మెటీరియల్ కోసం బైర్మల్ వీధిలోని ఓ టైలరింగ్ షాప్‌లోకి వెళ్లి మెటీరియల్ కొనుగోలు చేశారు. ఈ సమయంలో అదే దుకాణంలో ముసుగు ధరించి ఉన్న గుర్తు తెలియని మహిళ శివనాగమ్మ పర్సులోని రూ.7వేల నగదును అపహరించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అగ్ని ప్రమాదంలో పొట్టేళ్లు మృతి

ఆత్మకూరు, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు పట్టణంలోని పోస్టాఫీసు సమీపంలో సోమవారం తెల్లవారుజామున జరిగిన అగ్ని ప్రమాదంలో పది పొట్టేళ్లు మృతి చెందాయి. పోస్టాఫీసు సమీపంలో నివాసం వుంటున్న ఖాదర్‌వలి మటన్ దుకాణం నిర్వహిస్తూ జీవిస్తున్నాడు. ఆయన పది పొట్టేళ్లను తన ఇంటి వెనకభాగంలో ఉన్న షెడ్డులో కట్టేశాడు. రాత్రి అగ్ని ప్రమాదం జరిగి పొట్టేళ్లు కాలిపోయాయి. అక్కడ ఏర్పాటు చేసి సీసీ కెమెరాలతో పాటు కర్ర సామాను కూడా అగ్నికి ఆహుతైంది. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఇదిలావుంటే అగ్నిప్రమాదానికి గల కారణాలపై పలు అనుమానాలు ఉన్నట్లు బాధితుడు వలి పేర్కొన్నాడు. మేకల షెడ్డులో ఒక్క బల్బు మాత్రమే ఉందని, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించేందుకు అవకాశం లేదని అన్నాడు. ఎవరైనా కావాలనే ఈ పని చేసినట్లు అమానిస్తున్నా అన్నారు.

'రెగ్యులర్ చేయాలి'

ఆత్మకూరు, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికుల ను రెగ్యులర్ చేయాలని సీపీఐ తాలుకా కార్యదర్శి ప్రతాప్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బీసన్న, నాగరాజు కోరారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఆయా సంఘాల నాయకులు చాంద్‌బాషా, సూర్య, దొరస్వామి, నందయ్య, రాజీవ్, రూతమ్మ, శంకరరావు, దానమయ్య బాబు తదితరులు ఉన్నారు.

'గిరిజనులను ఆదుకుంటాం'

సున్నిపెంట, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): శ్రీశైలం ఐటీడీఏ పరిధిలోని చెంచు గిరిజన కుటుంబాలను ఆదుకుంటామని ఐటీడీఏ పీఓ వెంకటశివప్రసాద్ హామీ ఇచ్చారు. సోమవారం గిరిజన సంక్షేమ సంఘం నాయకులు ఆశీర్వాదంతో కలిసి ప్రకాశం జిల్లా, దోర్నాల మంగలం పెద్దారుట్ల చెంచు గిరిజనులు పీఓకు వినతిపత్రం అందజేశారు. శివరాత్రి సందర్భంగా తాము వ్యాపారం చేసుకునేందుకు వ్యక్తిగత రుణాలు మంజూరు చేయాలని, వర్షాకాలంలో గుడిసెలపై కప్పుకోవడానికి టార్పాలిన్ పట్టలు ఇప్పించాలని కోరారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

● ఎన్‌హెచ్‌ఏఐ పీడీ అశోక్‌రెడ్డి



హైవేను పరిశీలిస్తున్న ఎన్‌హెచ్‌ఏఐ పీడీ అశోక్‌రెడ్డి

పాణ్యం, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతున్నట్లు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాజెక్టు డైరెక్టర్ అశోక్‌రెడ్డి తెలిపారు. సోమవారం పాణ్యం మండలంలోని జాతీయ రహదారిపై గల ప్రమాద ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని బలపనూరు, సుగాలిమెట్ట, తమ్మరాజుపల్లె గ్రామ ప్రజలు పీడీకి వినతి పత్రాలు అందజేశారు. మండలంలోని తమ్మరాజుపల్లె వద్ద గల అడ్డ వాగు వంతెన, మరో వంతెనను వెడల్పు చేయాలని కోరారు. పీడీ మాట్లాడుతూ పాణ్యం పరిధిలోని ఎస్ టర్నింగ్, పాణ్యం డొంగు, సుగాలిమెట్ట, బలపనూరు ప్రాంతాలలో అధికంగా ప్రమాదాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈమేరకు ఆయాప్రాంతాల వద్ద బారికేడ్లు, సీసీ కెమెరాలు, జిగ్‌జాగ్ బారికేడ్లు, లైటింగ్ ఏర్పాటు చేసేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు నివేదిస్తామన్నారు. నంద్యాల ఎస్డీపీవో జావళి అల్ఫన్స్, రూట్ ఆఫీసర్ నరేశ్వరరెడ్డి, రూట్ మేనేజరు మధుసూదన్, సీఐ కిరణ్‌కుమార్ రెడ్డి, ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి, ఎంపీటీసీ భాస్కరరెడ్డి, టీడీపీ నాయకులు శివశంకరరెడ్డి, దేవదత్తు, బాలస్వామిరెడ్డి, తిరిపాల్ నాయక్ ఉన్నారు.

చికెన్ దుకాణాల పరిశీలన

గడివేముల, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని చికెన్ షాపులను మండల పశువైద్యాధికారి హరిణి సోమవారం పరిశీలించారు. దుకాణంలోని కోళ్ల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. వైరస్ లక్షణాలు ఉంటే సమాచారం ఇవ్వాలని చెప్పారు. వైరస్ వల్ల మృతి చెందిన కోళ్లను డంపింగ్‌యార్డ్‌లో పడేయకూడదన్నారు. గడివేములలో చనిపోయిన కోళ్లు అనారోగ్యంతో మృతి చెందాయని, వైరస్ వల్ల చనిపోలేదని అన్నారు. కోళ్లను దుకాణాలను శుభ్రంగా ఉంచుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

క్షయ వ్యాధి నివారణపై అవగాహన

పాములపాడు, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎర్రగూడూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు క్షయ వ్యాధి నివారణపై ఆత్మకూరు టీబీ యూనిట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టీబీ సూపర్‌వైజర్ రవికుమార్ మాట్లాడుతూ జ్వరం, ఆకలి మందగించడం, 15 రోజులకు మించి దగ్గు వచ్చిన ప్రభుత్వ వైద్యశాలలలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. హెచ్ఎం స్వరూప, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలమూరు ఘటనపై విచారణ

పాణ్యం, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): ఆలమూరు ఎంపీయూపీ పాఠశాల విద్యార్థిని పట్ల అసభ్యంగా హెచ్ఎం ప్రవర్తించిన ఘటనపై నంద్యాల ఎస్డీపీవో జావళి విచారణ చేపట్టారు. సోమవారం ఆలమూరులోని బాలిక తల్లిదండ్రులను, బాలికను, పాఠశాల ఉపాధ్యాయులను డీఎస్పీ విచారించారు. బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన పాఠశాల హెచ్‌ఎంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు దేవదానం వినతిపత్రం అందజేశారు. ఇటువంటి ఘటనలు పునరా వృతం కాకుండా గట్టి చర్యలు చేపట్టాలని ఎస్డీపీవో కోరారు. బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఎంఈవో సుబ్రహ్మణ్యం, ఇన్‌చార్జి హెచ్‌ఎం కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

కొలను భారతి క్షేత్రంలో భక్తుల సందడి

కొత్తపల్లి, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): జ్ఞాన సరస్వతి అమ్మవారు కొలువైన కొలనుభారతి పుణ్యక్షేత్రానికి విశిష్ట సంఖ్యలో భక్తులు తరలిరావడంతో భక్తజన సందడి నెలకొంది. సోమవారం కొలనుభారతి క్షేత్రానికి రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చారు. అమ్మవారికి కుంకుమార్చన, పుష్పార్చన, సహస్ర నామార్చన, మహామంగళహారతి విశేష పూజలు చేశారు. సప్తశివాలయాల్లో శివునికి అభిషేకాది క్రతువులు జరిగాయి. తల్లిదండ్రులు చిన్నారులకు అక్షరాభ్యాసక్రతువులు చేయించుకున్నారు.

శ్రీశైలం బ్రహ్మోత్సవాలకు మంత్రి బీసీకి ఆహ్వానం


మంత్రి బీసీని కలిసిన ఈవో ఎం. శ్రీనివాసరావు, అర్చకులు

బనగానపల్లె, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలంలో ఈనెల 26నుంచి నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని రోడ్లు భవనాలశాఖామంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని ఆలయ ఈవో ఎం. శ్రీనివాసరావు, అర్చకులు సోమవారం ఆహ్వానించారు. మంత్రి కార్యాలయంలో బీసీని ఆలయ పురోహితులు, వేద పండితులు, తీర్థ ప్రసాదాలు అందజేసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాట్ల గురించి మంత్రి ఆలయ ఈవోను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా మౌలిక వసతులు కల్పించి దర్శన ఏర్పాట్లు చేయాలని సూచించారు.

తేరు చుట్టూ కంపచెట్లు

- ఆందోళన వ్యక్తం చేస్తున్న భక్తులు


తేరు చుట్టు ఏపుగా పెరిగిన కంపచెట్లు

ప్యాపిలి, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వెంకటరెడ్డి తాత ఆలయానికి చెందిన తేరు పవిత్రత దెబ్బ తింటుంది. దాదాపు దశాబ్దాల క్రితం తేరు దెబ్బతినడంతో ఆలయం సమీపంలోనే ఉంచారు. అయితే నిర్వాహకులు తేరు మరమ్మతుల గురించి పట్టించుకోలేదు. దీంతో తేరు చుట్టూ కంపచెట్లు పెరిగాయి. కనీసం వీటిని తొలగించే వారు కూడా లేకపోవడం విచారకరం. ఈ నెల 20నుంచి తిరుణాల ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికి తేరు గురించి ఎవరు పట్టించుకోకపోవడం వలన భక్తులు ఆందోళన వ్యక్త చేస్తున్నారు.

గోవిందా.. గోవిందా..


పూజలు చేస్తున్న భక్తులు

రుద్రవరం, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చిలకలూరు గ్రామంలో అహోబిలేశా గోవిందా.. గోవిందా అని స్మరిస్తూ భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పార్వేట ఉత్సవ పల్లకీలో జ్వాలా లక్ష్మీ నరసింహస్వామి, ప్రహ్లాద వరదస్వాములకు కాయ కర్పూరం సమర్పించి పూజలు చేశారు. గ్రామంలో పండుగ సందడి నెలకొంది. సోమ వారం రాత్రి మండలంలోని తిప్పారెడ్డిపల్లె గ్రామానికి పార్వేట ఉత్సవపల్లకీ చేరుకుంటుందని అర్చకులు తెలిపారు.

ఎంఈవోను బదిలీ చేయాలి


ఆర్డీవోకు వినతి పత్రం ఇస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

డోన్ టౌన్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): మండల విద్యాధికారిని బదిలీ చేయాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షుడు విజయకుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్డీవో నరసింహులుకు వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల ఎంఈవోగా అనేక సంవత్సరాలుగా ఇక్కడే విధులు నిర్వహిస్తున్నారని, ఆయనను తక్షణమే బదిలీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధు, అజయ్, నవీన్ పాల్గొన్నారు.

తాజా కూరగాయలతో సంపూర్ణ ఆరోగ్యం

బేతంచెర్ల, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి) : ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే తాజా కూరగాయలతో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని ఎంపీడీవో ఫజుల్ రెహిమాన్, మండల వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయల ఉత్పత్తులు ప్రత్యేక అమ్మకాల స్టాల్స్‌ను మహేష్, రమాదేవిలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పట్టణం, గ్రామాల ప్రజలు ఆర్గానిక్ కూరగాయలు, ఆకుకూరలను కొనుగోలు చేశారు. కార్యక్రమంలో రైతలు మౌనిక, సురేంద్రమ్మ, కవిత, పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ పునరుద్ధరణ మహోత్సవాలు

డోన్ రూరల్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పాతపేటలో బచ్చు వంశీకుల ఆధ్వర్యంలో రామలింగేశ్వరస్వామి ఆలయ పునరుద్ధరణ మహోత్సవాలు సోమవారం వైభవంగా జరిగాయి. డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు.

విగ్రహాల ప్రతిష్ఠకు పూజలు

కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గుండం ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన దక్షిణామూర్తి, నవగ్రహ ఆలయ, విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కోరుమానుపల్లె ఆలయ కమిటీ సభ్యులతో పాటు ఇటిక్యాల బాలిరెడ్డి, యల్లాల సుధాకరరెడ్డి, శివస్వామి, కొండయ్యగౌడు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించండి

దొర్నిపాడు, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్ సుభద్ర అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు సమస్యలతో కూడిన అర్జీలను అందజేశారు. తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజలకు సిబ్బంది అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మాధవ్, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, ఆయా సచివాలయాల సిబ్బంది ఉన్నారు.

ఏళ్లుగా విద్యాశాఖలో ఇన్‌చార్జిలే

- అధికభారంతో సతమతం
- కొరవడుతున్న పర్యవేక్షణ



రుద్రవరం విద్యాశాఖ అధికారి కార్యాలయం

రుద్రవరం, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి) : రుద్రవరం మండలంలో విద్యాశాఖలో ఏడేళ్లుగా ఇన్‌చార్జిలే కొనసాగుతున్నారు. 2018 ఆగస్టులో రెగ్యులర్ ఎంఈవో సాహెబ్‌హుసేన్ పదవీ విరమణ చేశారు. అప్పటి నుంచి ఇన్‌చార్జిలతోనే నెట్టుకొస్తున్నారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు రెగ్యులర్ ఎంఈవోను నియమించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. రుద్రవరం మండలంలో 44 ప్రాథమిక, మూడు ప్రాథమికోన్నత, తొమ్మిది ఉన్నత పాఠశాలలు మొత్తం 56 పాఠశాలల్లో 4674 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఉపాధ్యాయుల, హెచ్ఎంల పనితీరు, పాఠశాలల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయడంలో ఎంఈవోల పాత్ర అత్యంత కీలకం. ఏళ్లగా ఇన్‌చార్జిలతో నెట్టుకొస్తున్నారు. ప్రస్తుతం ఇన్‌చార్జి ఎంఈవోగా ఆళ్లగడ్డ వైపీపీఎం పాఠశాల హెచ్ఎం కొనసాగుతున్నారు. పాఠశాలల్లో పర్యవేక్షణ కొరవడడంతో విద్యపై ప్రభావం పడుతుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయంపై ఎంఈవో-2లక్ష్మి మాట్లాడుతూ తనకు ప్రతినెలా 25 పాఠశాలలు పర్యవేక్షణ కోసం కేటాయించారు. ఆ పాఠశాలలను పర్యవేక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు.

సెల్‌ఫోన్ వినియోగంతో కంటి సమస్యలు

- ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ


కంటి అద్దాలు అందుకున్న విద్యార్థినులతో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

ఆళ్లగడ్డ(శిరివెళ్ల), ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సెల్‌ఫోన్‌ను అధికంగా వినియోగిస్తుండడంతోనే చిన్న వయసులోనే కంటి సమస్యలకు గురవుతున్నారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్‌లో విద్యార్థినులకు కంటి అద్దాలను ఎమ్మెల్యే సోమవారం పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 11,200 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా వైద్యుల సిఫారసు మేరకు 514 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. సమావేశంలో ఎంఈవో శోభావివేకవతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలను పరిరక్షించాలి : ఎమ్మెల్యే

శాంతిభద్రతలను పరిరక్షించేందుకు కృషి చేయాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. దొర్నిపాడు మండల ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన హనుమంతరెడ్డి ఎమెల్యే భూమా అఖిలప్రియ, భార్గవ్‌రామ్ దంపతులను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్ఛం అందజేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎమ్మెల్యే ఎస్ఐకు సూచించారు.

సమస్యలు పరిష్కరించాలి


డోన్‌లో ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు, సీఐటీయూ నాయకులు

డోన్ టౌన్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి, ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు షేబారాణి, సీఐటీయూ పట్టణ, మండల కార్యదర్శులు రామాంజనేయులు, నక్కి శ్రీకాంత్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. అనంతరం సీడీపీవో శంషాద్‌బేగంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే టీడీపీకి తప్పదన్నారు. కార్యక్రమంలో గుల్జార్, అనూష, సుమలత, శ్రీలక్ష్మి, రాజేశ్వరి, వరలక్ష్మి, సుబ్బలక్ష్మి, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లెలో..

బనగానపల్లె: తమ డిమాండ్లు నెరవేర్చాలని బనగానపల్లె ఐసీడీఎస్ కార్యాలయం వద్ద ఐదు మండలాల అంగన్‌వాడీ కార్యాకర్తలు సోమవార ధర్నా నిర్వహించారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మార్చాలని, హెల్పర్ల ప్రమోషన్లు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని, సూపర్‌వైజర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఐసీడీఎస్ అధికారి ఉమా మహేశ్వరమ్మకు అంగన్‌వాడీలు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా అంగన్‌వాడీ కార్యకర్తల నాయకుడు ఎల్లయ్య, బనగానపల్లె మండల ప్రాజెక్టు నాయకురాలు సరసప్వతి, రేణుక, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డలో..

ఆళ్లగడ్డ(శిరివెళ్ల) : సమ్మెకాలంలో అంగన్‌వాడీ కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని జిల్లా నాయకురాలు నిర్మలమ్మ, ఆళ్లగడ్డ ఐసీడీఎస్ ప్రాజెక్టు అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, సీఐటీయూ కార్యదర్శి రమేష్ బాబు సోమవారం డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చాలని అంగన్‌వాడీ కార్మికులు ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి పాతబస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్మికుల ప్రతినిధులు శైలజ, పెద్దక్క, సుధామణి, భారతి, నరసమ్మ పాల్గొన్నారు.



బనగానపల్లెలో ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు


ఆళ్లగడ్డలో మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

వాల్మీకి బోయలను ఎస్టీ జాబితా చేర్చాలి


ర్యాలీగా తరలి వెళుతున్న వాల్మీకి సంఘం నాయకులు

కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి) : గతంలో ఎస్టీలుగా ఉన్న వాల్మీకి బోయ సామాజిక వర్గాన్ని తిరిగి ఎస్టీ జాబితాలో చేర్చాలని మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజాసమితి రాష్ట్ర అధ్యక్షుడు పులి కొండన్న, రాష్ట్ర అధికార ప్రతినిధి పవన్‌గోపాల్ కోరారు. సోమవారం కొలిమిగుండ్ల, అవుకు, పాణ్యం తదితర మండలాలకు చెందిన వాల్మీకి సంఘం నాయకులు అనంతపురం జిల్లా కేంద్రంలో జరుగుతున్న మహా ధర్నాకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా కొలిమిగుండ్లలో ర్యాలీ నిర్వహించి, మీడియాతో మాట్లాడారు. రాజకీయ పార్టీలు వాల్మీకి బోయలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే వాల్మీకి బోయల ఎస్టీ అంశాన్ని అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గుజ్జల పెద్దయ్య, రమణ, భూపాల్, మద్దిలేటి, మహేష్, శ్రీను పాల్గొన్నారు.

ప్రసాదం తయారీలో నాణ్యత పాటించాలి

- ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ
- అహోబిలం బ్రహ్మోత్సవాలపై సమీక్ష

నంద్యాల రూరల్, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): అహోబిలం లడ్డూ ప్రసాదంలో నాణ్యత పాటించాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆదేశించారు. నంద్యాల ఆర్డీవో కార్యాలయంలో అహోబిలం బ్రహ్మోత్సవాలపై సోమవారం ఆర్డీవో విశ్వనాథ్ సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల తాను ఢిల్లీ వెళ్లినప్పుడు అహోబిలం లడ్డూను పలువురు ప్రముఖులకు ఇచ్చానని, అయితే ఆ లడ్డూల్లో బూజు ఆనవాళ్లు కనిపించాయని అన్నారు. మున్ముందు ఇలాంటి అపవాదుకు తావివ్వకుండా దేవాలయ సిబ్బంది లడ్డూ తయారీలో నాణ్యత పాటించాలన్నారు. అహోబిలంలో ఆక్రమణలను వెంటనే తొలగించాలన్నారు. ఆర్డీవో జోక్యం చేసుకుంటూ ఆక్రమణదారులకు ఏడు రోజుల సమయం ఇచ్చి తొలగించాలని సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేవస్థానంలో భక్తులు భద్రపరుచుకునే క్లోక్ రూంలతో పాటు పార్కింగ్ స్థలాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సీఐ మురళీధర్ రెడ్డి కోరారు. సమీక్షలో పలు శాఖల అధికారులతో పాటు పీఠాధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

● బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు వైద్య సదుపాయం కోసం న్యూ వే ఫౌండేష్ చైర్మన్ గౌరు సుబ్బారెడ్డి, యూడీఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ మెడికల్ వాహనాన్ని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ నంద్యాలలో ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దిగువ అహోబిలం నుంచి ఎగువ అహోబిలానికి రోప్‌వేను తిరిగి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు.

నలుగురు నిందితుల అరెస్టు

కోవెలకుంట్ల, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి) : ఫారెన్ కరెన్సీ నోట్ల ఆశ చూపి రూ. పదిలక్షలు తీసుకుని ఉడాయించిన కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు. సోమవారం ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు ఢిల్లీ , ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్రలకు చెందిన ఇమ్రాన్, హరీఫ్, కిట్టు, ఉజ్వల్ నలుగురు ముఠాగా ఏర్పడి కోవెలకుంట్లకు వచ్చారన్నారు. ఇద్దరు వ్యక్తులకు ఫారిన్ కరెన్సీ నోట్ల ఆశచూపి వారి వద్ద రూ. 10లక్షలు తీసుకుని ఉడాయించారు. ఇమ్రాన్, హరీఫ్, కిట్టు, ఉజ్వల్ అనే వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా, నేరం అంగీకరించినట్లు తెలిపారు. నలుగురిని సోమవారం కోవెలకుంట్ల కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ రిమాండుకు ఆదేశించినట్లు ఎస్ఐ తెలిపారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

బేతంచెర్ల, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి) : అనాథ శవానికి పట్టణంలో ఆ నలుగురు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. బేతంచెర్ల ఆసుపత్రి ఎదురుగా పోలీసు క్వార్టర్స్ దగ్గర గుర్తు తెలియని సాధు అనాథ (50) అనారోగ్యంతో మరణించాడు. స్థానికులు గమనించి ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వన్నూరుబాషాకు తెలిపారు. ఆయన పోలీసులకు తెలియజేసి వారి ఆదేశాల మేరకు అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జబీవుల, పుల్లంరాజు ఉన్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

చాగలమర్రి, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గొట్లూరు గ్రామానికి చెందిన లక్ష్మీరెడ్డి (33) చికిత్స పొందుతూ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం మృతి చెందాడు. లక్ష్మీరెడ్డికి రెండు నెలల క్రితం వివాహమైంది. అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఈనెల 15న ఇంటి వద్ద క్రిమిసంహారక పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబు సభ్యులు మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి సోమవారం చెందాడు. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని హెడ్‌కానిస్టేబుల్ గిరిబాబు తెలిపారు.

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి) : విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందింది. ఈ ఘటన మదనంతపురం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పైలా ప్రతాప్ యాదవ్ పాడి గేదే గ్రామ సమీపంలోని వంకలో మేస్తుండగా విద్యుత్ తీగ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు రైతు వాపోయారు. గేదె విలువ సుమారు రూ.50వేలు ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

రోగులకు మెరుగైన వైద్యసేవలు

● చంద్రశేఖర్‌రెడ్డి, కోవెలకుంట్ల కమ్యూనిటీ మెడికల్ ఆఫీసరు



కోవెలకుంట్ల, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని కోవెలకుంట్ల కమ్యూనిటీ మెడికల్ ఆఫీసరు చంద్రశేఖర్ అన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోమవారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడారు.

ప్రశ్న : సామాజిక ఆరోగ్యకేంద్రంలో రోగులకు అవసరమైన మందులు ఉన్నాయా?

జవాబు : రోగులకు అవసరమైన అన్ని రకాల మందులు ఉన్నాయి. సకాలంలో రోగులకు వైద్యసేవలు అన్నివేళాల అందిస్తున్నాం.

ప్రశ్న : ఆసుపత్రిలో ఎలాంటి వైద్యసేవలందిస్తున్నారు?

జవాబు : చిన్నపిల్లలకు వైద్యపరీక్షలు, కాన్పులు, అత్యవసర కేసులు, యాక్సిడెంటు కేసులు అన్నిరకాల రోగులకు వైద్యపరీక్షలు చేస్తున్నాం. గుండెజబ్బులకు సంబంధించిన ఖరీదైన మందులు అందుబాటులో ఉన్నాయి. వచ్చిన రోగులకు అవసరమైతే వ్యాక్సిన్ వేస్తాం.

ప్రశ్న : ఆసుపత్రిలో వైద్యుల కొరత ఉందా?

జవాబు : ఆసుపత్రిలో ఒక గైనలకాజిస్ట్ పోస్టు ఖాళీగా ఉంది. ఈ విషయాన్ని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో త్వరలో భర్తీ చేయిస్తామన్నారు.

ప్రశ్న : ఆసుపత్రి అభివృద్ధికి నిధులు విడుదల అవుతున్నాయా?

జవాబు : గత వైసీసీ ప్రభుత్వంలో మందులు సరిగా ఉండేవి కావు. దీనికి తోడు సిబ్బంది కొరత ఉండేది. ప్రస్తుం కూటమి ప్రభుత్వం ఆసుపత్రి అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తోంది. దాంతో మెరుగైన వైద్యసేవలందిస్తున్నాం.

నేటి నుంచి ఆధార్ నమోదుకు స్పెషల్ డ్రైవ్

కోవెలకుంట్ల, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సచివాలయాల్లో మంగళవారం నుంచి ఆధార్ అప్‌డేట్ స్పెషల్ డ్రైవ్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వరప్రసాదరావు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి 28వరకు సచివాలయాల్లో స్పెషల్ క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా 18నుంచి 24వరకు కోవెలకుంట్ల సచివాలయం-2లో, 19 నుంచి 25 వరకు కోవెలకుంట్ల సచివాలయం-3, 20నుంచి 27 వరకు కోవెలకుంట్ల సచివాలయం- 4,5ల్లో, 21 నుంచి 28 వరకు గుల్లదుర్తి సచివాలయంలో నిర్వహిస్తామన్నారు. వీటిని డిజిటల్ అసిస్టెంటు సురేశ్‌కుమార్ నిర్వహిస్తారన్నారు. అలాగే 18నుంచి 24వరకు భీమునిపాడు, 19 నుంచి 25 వరకు రేవనూరు, 20నుంచి 27 వరకు బిజినవేముల, సౌదరిదిన్నె, 21 నుంచి 28వరకు చిన్న కొప్పెర్ల సచివాలయాల్లో రాజశేఖర్‌రెడ్డి డిజిటల్ అసిస్టెంటుగా వ్యవహరిస్తారని ఆయన తెలిపారు. గ్రామాల్లో 0- 6 సంవత్సరాల పిల్లలకు ఆధార్ అప్‌డేట్ లేనివారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ

కోవెలకుంట్ల, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ నెల 18నుంచి 27వరకు అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇస్తున్నట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజరు చంద్రమ్మ తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ప్రీస్కూళ్లలో విద్యార్థులకు ఎలా పాఠాలు నేర్పించాలనే అంశంపై డీఆర్‌పీలు జ్ఞానజ్యోతి ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ కు స్థానిక హెచ్ఎం, ఎంఈవో అధ్యక్షతన నిర్వహిస్తారన్నారు. మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు హాజరుకావాలని తెలిపారు.

22న మండల సర్వసభ్య సమావేశం

కోవెలకుంట్ల, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి) : మండల సర్వసభ్య సమావేశాన్ని శనివారం ఉదయం 10:30గంటలకు మండల ప్రజాపరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ భీమిరెడ్డి రమాదేవి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వరప్రసాదరావు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలన్నారు. సమావేశానికి ప్రగతి నివేదికలతో అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

ప్రత్యేక గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకోవాలి

చాగలమర్రి, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రవేశ పెట్టిన రైతు ప్రత్యేక గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఏవో రంగ నేతాజీ సూచించారు. సోమవారం చాగలమర్రి మూడవ ఆర్‌బీకే కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రైతు సేవా కేంద్రంలో రైతులు ప్రత్యేక గుర్తింపు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని వ్యవసాయ సిబ్బందికి తెలియజేశారు. సమావేశంలో ఏఈవోలు మంజుల, పరూక్, వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

భూసమస్యను పరిష్కరించాలి

చాగలమర్రి, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): చాగలమర్రి గ్రామంలోని మల్లేవేముల బస్టాండు సమీపంలో గల 835 సర్వే నంబర్ లో గల పొలం సమస్యను పరిష్కరించాలని రైతు పకిర్‌బాష కోరారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ప్రజావేదికలో తహసీల్దార్ రవికుమార్‌కు వినతి పత్రం అందజేశారు. 1.18 సెంట్ల పొలంలో 30 సెంట్ల స్థలమును షాదీఖానా నిర్మాణం కోసం ఇచ్చారన్నారు. మిగిలిన 88 సెంట్ల స్థలాన్ని తన పేరుమీద ఆన్‌లైన్ చేసి ఇవ్వాలని కోరారు. సమావేశంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎంఈవోలు అనూరాధ, న్యామతుల్ల, ఈఆవోఆర్డీ తాహిర్‌హుసేన్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి మాతృభాషపై పోటీలు

చాగలమర్రి, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 18 నుంచి 21వరకు పాఠశాలల్లో మాతృభాషపై వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో న్యామతుల్ల తెలిపారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, రోల్‌ప్లే, బోధనోపకరణాల తయారీ వంటి అంశాలపై పోటీలు ఆయా పాఠశాలల హెచ్ఎంల ఆధ్వర్యంలో నిర్వహిస్తారని తెలిపారు.

స్పోర్ట్స్ కిట్ల అందజేత

డోన్ టౌన్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు వివేకానంద స్వామి సేవా సమితి వ్యవస్థాపకులు జగన్మోహన్ ఆధ్వర్యంలో సోమవారం దాత మారెళ్ల శ్రీనివాసరెడ్డి తండ్రి రాజశేఖర్ రెడ్డి స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భారతి, జొన్నలగడ్డ శ్రీనివాసులు శెట్టి, సెక్రటరీ పీవీ రంగయ్య, సభ్యులు శ్రీనివాసులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సీలం భాస్కర్ నాయుడుకు సన్మానం


భాస్కర్ నాయుడును సన్మానిస్తున్న వాల్మీకి సభ్యులు, న్యాయవాదులు

డోన్ రూరల్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ వాల్మీకి న్యాయవాదుల జేఏసీ చైర్మన్‌గా ఎన్నికైన సీలం భాస్కర్ నాయుడును సోమవారం సన్మానించారు. కర్నూలులో జరిగిన వాల్మీకి న్యాయవాదుల ఆత్మీయ సమావేశంలో జేఏసీ కన్వీనర్‌గా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం వాల్మీకి న్యాయ వాదులు, సభ్యులు శివరామకృష్ణ, పూల శ్రీను, ఆర్మీ రామయ్య, పాలరాజు, ఉడుముల పాడు నాగేంద్ర, ఆనంద్, శేఖర్, తిరుపాల్ నాయుడు, ప్రతాప్ నాయుడు, మధు పాల్గొన్నారు.